f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
సోమవారం
30-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 271
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, సోమవారం, తిథి : విదియ సా.10.23 వరకు, నక్షత్రం: కృత్తిక, ఉ:04.42 వరకు, వర్జ్యం: సా.07.59-09.34 వరకు, దుర్ముహూర్తం: సా.12.22-01.08 వరకు, రాహుకాలం: ఉ.07.42-09.08 వరకు


## యువశక్తిని ఏకీకృతం చేసేందుకే 'మై భారత్'



రేపు దేశవ్యాప్తంగా మేరా యువ భారత్ వేదిక ప్రారంభం

దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి

106వ మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ

వివరాలు.. 2లో



# వాళ్లకు గట్టిగా బుద్ధి చెప్పాలి

మళ్లీ దోపిడీ దొంగల రాజ్యం.. రావాలా?

ధరణి ఉండి రైతులకు అధికారం ఉండాలా?

ధరణి రావడం వల్ల అవినీతి అంతం

కాంగ్రెస్ మింగుదామనే ఆలోచనతో ఉన్నది..

కర్ణాటక నుంచి వచ్చి మనకు సుద్దులు చెబుతున్నారు

ఎన్నికలు రాగానే కొందరు ఓట్ల కోసం వస్తారు

కిషోర్ బాగా హుషారున్నోడు

కిశోర్ తెచ్చిన నీళ్లు.. చేసిన సేవకు లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలి : సీఎం కేసీఆర్

**తుంగుర్తి, అక్టోబర్ 29 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుంగుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో ఆదివారం జరిగిన సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'యావత్ తెలంగాణ దళిత సమాజానికి ఈ తిరుమలగిరి నుంచి పిలుపునిస్తున్నా. జవహర్లాల్ తొలి ప్రధాని అయ్యిన నాడే దళితు పరిస్థితి దారుణంగా ఉండేది. ఇది చరిత్ర.. కఠోరమైన సత్యం. స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో అంబేద్కర్ మాట గౌరవించి దళితుల అభివృద్ధికి శ్రీకారం చుడితే.. 75 స్వతంత్రం తర్వాత దళితులకు ఈ దరిద్ర్యం ఎందుకు ఉంటుండే అని అడుగుతున్నా. తెలంగాణ వచ్చాక.. ఒక దశకు పోయిన తర్వాత ఖచ్చితంగా దళితబిడ్డల దరిద్రం పోవాలని తెచ్చిందే దళితబంధు పథకం. దళితబంధు పథకం గురించి ఏ ముఖ్యమంత్రి, ఏ పార్టీ, ప్రధానమంత్రి మాట్లాడలేదు. దానికి సాక్ష్యం నాతో కొట్లాడి తిరుమలగిరి మండలాన్ని పెట్టించిందే కిశోర్. కిషోర్ బాగా హుషారున్నడు. కిశోర్ ఒక మండలం తీసుకుందాం.. తుంగతుర్తి నియోజకవర్గంలో దళితబంధు పథకం ..మిగతా 2లో

## కోదాడలో రూ.10కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తాం



రైతు బంధు రూ.16 వేల వరకు పెంచుతాం

ఓటు.. మన భవిష్యత్‌ను తీర్చిదిద్దే బ్రహ్మాస్త్రం: సీఎం కేసీఆర్

వివరాలు.. 2లో

## కేరళలో పేలుళ్లు..



2

ఒకరు మృతి.. మరో 50 మంది తీవ్రంగా గాయాలు

పేలుళ్లకు నాదే బాధ్యత..

పోలీసుల ముందు లొంగిపోయిన నిందితుడు

ఇది ఉగ్రదాడి అని ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడి

# అప్పులపాలు చేశారు



తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్సే

కాంగ్రెస్ నౌకరీలు కల్పిస్తే బీజేపీ అమ్ముకుంటోంది

కర్ణాటక అభివృద్ధి చూసొద్దామా?

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే గెలుపు

ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే

సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సవాల్

**సంగారెడ్డి/మెదక్, అక్టోబర్ 29 (మనం న్యూస్):** తెలంగాణ ఏర్పడిన నాడు సర్‌ప్లస్‌గా ఉన్న పరిస్థితులు పోయి తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఐదు లక్షల కోట్ల అప్పుల కుప్పగా చేశారని ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణను అభివృద్ధి చేశామంటూ గొప్పలు పలుకుతున్న కేసీఆర్ ఒక్కసారి గతం గుర్తు తెచ్చుకోవాలన్నారు. త్యాగాలను చూసి స్వరాష్ట్ర ఆకాంక్ష ..మిగతా 2లో



## కేరళ వరుస పేలుళ్లతో కేంద్రం అప్రమత్తం

ఎన్ఐఏ, ఎన్ఎస్జీ బృందాన్ని పంపిన అమిత్ షా

**న్యూఢిల్లీ, అక్టోబర్ 29 :** కేరళలోని ఎర్నాకుళంలోని యోహావా క్రిస్టియన్ కన్వెన్షన్ సెంటర్లో వరుస పేలుళ్ల తర్వాత కేంద్ర ప్రభుత్వం వెంటనే ఘటనపై దృష్టి సారించింది. ఎన్ఎస్‌జి, ఎన్ఐఏ బృందాలను కేరళకు పంపింది. ఒకరోజు ముందుగానే హమాస్‌కు మద్దతుగా కేరళలో ర్యాలీ నిర్వహించారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఈ పేలుడును చాలా సీరియస్‌గా తీసుకుంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు కేరళలోనే ఉండాలని హోంమంత్రి అమిత్ షా దర్యాప్తు సంస్థలను కోరినట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. కన్వెన్షన్ సెంటర్లో ఉదయం 9 గంటలకు వరుసగా ఐదు పేలుళ్లు సంభవించాయని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ పేలుళ్లలో ఒక మహిళతో సహా ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు సమాచారం. 24మంది గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ఒక రోజు ..మిగతా 2లో

## కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అంధకారమే



కాంగ్రెస్ అంటేనే కష్టాలు.. కన్నీళ్లు.. మతకల్లోలాలు

కర్ణాటకలో ప్రజలు కరెంట్ లేక రోడ్లు ఎక్కుతున్నారు

కాంగ్రెస్‌కు పొరపాటున ఓటు వేస్తారా ఎవరైనా ?

ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు చేస్తామన్న మోడీ హామీలాగే కాంగ్రెస్ పార్టీ హామీలు గంగలో కలిపిపోతాయి

ఇది తెలంగాణ గడ్డ- చైతన్యానికి అడ్డ : మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 29 (మనం న్యూస్):** కాంగ్రెస్ పాలనలో సబ్‌స్టేషన్ల దగ్గర మొసళ్లతో నిరసనలు, పురుగుల మందు తాగి రైతులు ఆత్మహత్యాయత్నాలు చేశారని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. కర్నాటక కాంగ్రెస్ నేత డికె శివకుమార్‌కు మంత్రి ..మిగతా 2లో

## కరీంనగర్‌లో కాషాయ జెండా రెపరెపలాడిస్తాం..

రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పరుస్తాం.. : బండి సంజయ్

పేదల పార్టీ బీజేపీకి.. దోపిడీ పార్టీలకు మధ్య జరుగుతోన్న పోరాటమిది

బీసీలను ముఖ్యమంత్రి చేస్తామనగానే కేటీఆర్‌లో వణుకు మొదలైంది..

బీఆర్ఎస్‌లో ఎంత మంది గుణవంతులకు టికెట్లిచ్చారో ప్రకటించాలి

బీజేపీని నిలువరించేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కయ్యాయి

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్



**కరీంనగర్, అక్టోబర్ 29 (మనం బ్యూరో):** పేదల పక్షపాతి భారతీయ జనతా పార్టీకి, దోపిడి పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎలకు మధ్య ఈ ఎన్నికల పోటీ జరుగుతోంది.. ప్రజలు జాగరూకతతో వ్యవహరించి ధర్మబద్ధమైన సుపరిపాలన, అన్ని వర్గాల సంక్షేమం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోన్న ..మిగతా 2లో



## మిర్యాలగూడ, వైరా సీట్లిస్తేనే పొత్తు లేకుంటే ఒంటరిగానే పోటీ

రెండు రోజుల్లో పొత్తులు తేల్చాలి...

ఇంకా ఎన్నోమెట్లు దిగే పరిస్థితి లేదు..

రాజకీయ విధానాన్ని కాపాడుకునేలా తమ నిర్ణయం

కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని అల్టిమేటం

వివరాలు.. 7లో



2

## కాంగ్రెస్‌కు నాగం రాజీనామా

నాగం జనార్ధన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కేటీఆర్, హరీశ్‌రావు

కాంగ్రెస్‌లో డబ్బులు ఉన్నవారికే టికెట్లు

త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతా

మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

## నోరు జారిన రాహుల్..



అదానీ కోసం పనిచేయాలని పార్టీ నేతకు సూచన

వివరాలు.. 2లో

## బీసీలను అందరూ మోసం చేశారు

వివరాలు.. 2లో



అండగా నిలిచింది బీజేపీ మాత్రమే

అధికారంలోకి రాగానే బీసీ, ఎస్సీలకు రిజర్వేషన్లు పెంచుతాం: కిషన్ రెడ్డి

### మంచిమాట

ఈర్ష్య, అసూయ రెండు కనులలో నలుసులాంటివి వాటిని మనసులో నుండి తొలిగించుకుంటేనే మనం స్వచ్ఛమైన నిర్మలమైన ప్రపంచాన్ని చూడగలం ఆనందంగా ఉండగలం.

శుభోదయం


మనం జనం కోసం... అక్షర యజ్ఞం... తెలుగు దినపత్రిక

కరీంనగర్ ఎడిషన్ కేంద్రంగా వెలువడుతున్న

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్ & ఎడ్యుకేషన్, సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి, టౌన్, రూరల్, రామడుగు

పెద్దపల్లి : పెద్దపల్లి ఆర్.సి, టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, గోదావరిఖని టౌన్, జ్యోతినగర్, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్

రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల టౌన్, తంగళ్ళపల్లి, వేములవాడ (ఆర్.సి), రుద్రంగి, చందుర్తి, వేములవాడ టౌన్ & రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, బోయినిపల్లి.

జగిత్యాల : జగిత్యాల టౌన్ & క్రైమ్, మేడిపెల్లి, కోరుట్ల రూరల్, ఇబ్రహీంపట్నం, గొల్లపల్లి, సారంగాపూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి

నిజామాబాద్ : నిజామాబాద్ క్రైం, టౌన్, రూరల్, బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, నవీపేట్, వేల్పూర్, ఆర్మూర్ టౌన్, రూరల్, మాక్లూర్, నందీపేట్.

ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్‌తో పాటు మండల విలేఖరులు కావలెను.

మనం జనం కోసం... అక్షర యజ్ఞం... తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
కె. తిరుపతి రెడ్డి, మేనేజర్, బ్యూరో ఇంచార్జి
సెల్ : 83339 98076

## కేరళలో పేలుళ్లు..

తిరువనంతపురం, అక్టోబర్ 29 : కేరళ బాంబు పేలుళ్ల ఘటనకు తానే బాధ్యుడనని లొంగిపోయాడో వ్యక్తి. పేలుళ్లు జరిగిన కన్వెన్షన్ సెంటర్లో తానే బాంబును అమర్చినట్లు పేర్కొన్నాడు. తానే ఆ బాంబులను కన్వెన్షన్ సెంటర్లోకి తీసుకెళ్లినట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నాడు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఆదివారం కేరళ, కలమస్సేరిలోని ప్రార్థనా సమావేశంలో జరిగిన పేలుళ్లలో ఒకరు మృతి చెందగా 50 మంది గాయపడ్డారు. ప్రార్థనలు జరుగుతున్న కన్వెన్షన్ సెంటర్లో డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి బాంబును అమర్చినట్లు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. అయితే.. ఈ పేలుళ్ల వెనుక అతడి హస్తం ఉందా లేదా? అనే విషయాన్ని పోలీసులు ఇంకా నిర్ధారించలేదు. కేరళ ఏడిజిపి (లా అండ్ ఆర్డర్) అజిత్ కుమార్ మాట్లాడుతూ.. 'పేలుళ్లకు సంబంధించి త్రిసూర్ రూరల్లోని కొడకరా పోలీస్ స్టేషన్లో డొమినిక్ మార్టిన్ అనే వ్యక్తి లొంగిపోయాడు. అదే ప్రాంతానికి చెందినవాడుగా ఆయన పేర్కొన్నాడు. మేము ఈ కేసుకు సంబంధించిన అన్ని కోణాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. కేరళలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో ఒకేరోజు మూడు సార్లు పేలుళ్ల ఘటన చోటు చేసుకుంది. ఈ పేలుళ్లల్లో ఒకరు మృతిచెందగా.. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. కలమస్సేరి సమీపంలోని ఓ కన్వెన్షన్ సెంటర్లో ప్రేయర్ మీట్ జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. ప్రార్థన సమయంలో అందరూ కళ్లు మూసుకొని ప్రార్థనలు చేస్తుండగా ఉదయం 9:47 సమయంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. అనంతరం మరో రెండు మూడు చిన్న పేలుళ్లు జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దాదాపు 2,000 మందితో ప్రార్థనలు జరుగినట్లు స్థానికులు తెలిపారు.

ఎన్ఐఏ యాంటీ టెర్రర్ ఏజెన్సీ కేసును విచారిస్తోంది. జాతీయ భద్రతా దళం బృందం కూడా కేరళకు రానుంది. ఈ పేలుళ్లకు కారణం ఏంటనేది తెలియాల్సి ఉంది. ఇది ఉగ్రదాడి అని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో హమాస్ నాయకుడు పాల్గొనడంపై వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పేలుడు సంభవించింది.

లొంగిపోయిన వ్యక్తిని విచారిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం పేలుడు పదార్థాలను ఐఈడీగా గుర్తించారు. వీటిని టిఫిన్ బాక్సుల్లో పెట్టి పేల్చినట్లు కేరళ డీజీపీ షేక్ దర్వేష్ సాహెబ్ తెలిపారు. మరోవైపు కేరళ సీఎం పినరయి విజయన్ నేడు 10 గంటలకు అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.

## యువశక్తిని ఏకీకృతం చేసేందుకే 'మై భారత్'

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 : సర్దార్ వల్లభ్భాయ్ పటేల్ జయంతి సందర్భంగా యువత కోసం అక్టోబరు 31న దేశవ్యాప్తంగా మేరా యువ భారత్ వేదికను ప్రారంభించనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించేందుకు ఇది అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఆదివారం ప్రధాని మోదీ మన్ కీ బాత్ 106వ ఎపిసోడ్లో మాట్లాడారు. గత నెలలో ఢిల్లీలో ఖాదీ దుస్తుల అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయని, ఈ నెల పండగ సీజన్లో కూడా దేశవ్యాప్తంగా ప్రజలు అధిక సంఖ్యలో ఖాదీ దుస్తులు, స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేశారని ప్రధాని అన్నారు. రాబోయే పండగలకు కూడా ఇదే స్ఫూర్తితో స్థానికంగా తయారైన ఉత్పత్తులు కొనుగోలు చేయాలని దేశ ప్రజలను కోరారు. లోకల్ ఫర్ వోకల్ నినాదానికి ఇది ఎంతో బలాన్నిస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. దేశంలోని యువత MYBharat.Gov.inలో తమ పేర్లను తప్పక రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. అక్టోబరు 31న దేశంలో అతిపెద్ద సంస్థను ప్రారంభించబోతున్నాం. దాని పేరే మై యంగ్ ఇండియా. దేశాభివృద్ధి కోసం నిర్వహించే కార్యక్రమాల్లో యువత కీలక పాత్ర పోషించేందుకు మై భారత్ అవకాశాలను కల్పిస్తుంది. అభివృద్ధి చెందిన భారత్ను నిర్మించేందుకు దేశంలోని యువశక్తిని ఏకీకృతం చేయడానికి ఇదో వినూత్న ప్రయత్నం అని ప్రధాని తెలిపారు.

అమృత్ కలశ్ యాత్ర పేరుతో ప్రతి గ్రామం నుంచి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో అమృత్ వాటిక నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలోని వివిధ గ్రామాల నుంచి ప్రారంభమైన అమృత్ కలశ్ యాత్ర త్వరలో దిల్లీకి చేరుకుంటుందన్నారు. అక్టోబరు 31 మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించాలని దేశ ప్రజలను కోరారు. ఇకపై ప్రతి భారతీయుడు దేశంలోని పర్యాటక స్థలాలకు వెళ్లిన ప్రతిసారి స్థానిక ఉత్పత్తులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నోరు జారిన రాహుల్..

రాయ్పూర్, అక్టోబర్ 29 : ఛత్తీస్గఢ్లోని కబీర్దామ్లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నోరు జారారు. అదానీ కోసం పనిచేయాలని కాంగ్రెస్ పాలిత ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్కు సూచించారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ సెటైర్లు కురిపించింది. అదాని వంటి పారిశ్రామిక వేత్తల కోసం పనిచేసింది కాంగ్రెస్ పార్టీనే అని చివరకు రాహుల్ గాంధీయే ఒప్పుకున్నారని బీజేపీ మండిపడింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రసంగించిన కాంగ్రెస్ నేత రాహుల్గాంధీ.. బీజేపీ ధనవంతులకు సేవ చేస్తోందని ఆరోపించారు. అదానీ గ్రూపును ప్రస్తావిస్తూ కేంద్రం పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా పనిచేస్తోందని అన్నారు. అదే క్రమంలో అదానీ కోసం పని చేయాలని భూపేష్ భగేల్కు కూడా సూచించారు. 'బీజేపీ అదానీ ప్రయోజనాల కోసం 24/7 సేవ చేస్తోంది. బీజేపీతో పాటు ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి కూడా అదానీ వంటి వారి కోసం పనిచేస్తున్నారు. కానీ మేము రైతులు, కార్మికులు, చిన్న వ్యాపారుల కోసం పని చేస్తున్నాము. ఇదే తేడా' అని రాహుల్ గాంధీ అన్నారు. రాహుల్ ప్రసంగం సమయంలో ఛత్తీస్గఢ్లో సీఎం పదవిలో ఉన్న భూపేష్ బఘేల్ కూడా అక్కడే ఉన్నారు. రాహుల్ వ్యాఖ్యలకు ఆయన ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఏం చేయాలో తెలియక మౌనంగా ఉండిపోయారు. అటు.. రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ అందిపుచ్చుకుంది. ఛత్తీస్గఢ్ సీఎం అదానీ గ్రూప్ కోసం పనిచేస్తున్నట్లు రాహుల్ గాంధీ ఒప్పుకున్నారని బీజేపీ ఐటీ సెల్ నాయకుడు అమిత్ మాలవీయ అన్నారు.

## ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి ఐదేళ్లుగా గ్రహణం పట్టుకుంది: జేపీ నడ్డా

రాయ్పూర్, అక్టోబర్ 29 : కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ను ఐదేళ్లుగా గ్రహణం పట్టుకుందని బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. ఆ గ్రహణ ప్రభావాన్ని ప్రజలు తొలగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నడ్డా డోంగర్గఢ్ నియోజకవర్గంలో పర్యటించారు. మాత కొలువైన పవిత్ర భూమి నుంచి ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో తన తొలి ఎన్నికల ప్రచార ర్యాలీని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా గాంధీ కుటుంబం గురించి, తమ అస్మదీయుల కోసం ఆలోచిస్తుందే తప్ప ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోదని నడ్డా విమర్శించారు. సేవ చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలా? సేవ చేయించుకునే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలా? అనే విషయంపై ప్రజలే నిర్ణయం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లుగా అధికారంలో కొనసాగుతున్న భూపేశ్ బగేల్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని నడ్డా విమర్శించారు.

# వాళ్లకు గట్టిగా బుద్ధి చెప్పాలి



(మొదటిపేజీ తరువాయి)

పెట్టాలి.. ఒక మండలం తీసుకుందామంటే.. ఎక్కువ మంది దళితులు ఉండే మండలాన్ని తీసుకొని పెట్టారు అన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి(డీకే శివకుమార్) వచ్చి మనకు సుద్దులుచెబుతున్నారని సీఎం కేసీఆర్ ధ్వజమెత్తారు. మా దగ్గర 5 గంటల కరెంట్ ఇస్తున్నాం, వచ్చి చూడమని చెప్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుందని పేర్కొన్నారు. ఉద్యమంలో కాంగ్రెస్ నేతలు ఉన్నారా? అని ప్రశ్నించారు. దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు ఇస్తున్నామని కేసీఆర్ తెలిపారు. దళితుల అభివృద్ధి గురించి గత ప్రభుత్వాలు ఏనాడైనా ఆలోచించాయా? అని ప్రశ్నించారు. నెహ్రూ ప్రధాని అయిన రోజే దళితుల అభివృద్ధికి కృషి చేస్తే బతుకులు మారేవని పేర్కొన్నారు. తెలంగాణలో కులవృత్తులకు జీవం పోశామని చెప్పారు. త్వరలో దేవాదుల ప్రాజెక్టు నుంచి నీరు అందిస్తామని, బునదిగాని కాల్వ వెడల్పు చేసి సాగునీరు అందిస్తామని తెలిపారు. 'తుంగతుర్తిని చూస్తే తృప్తిగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమాని లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చాయి. ఎన్నికలు రాగానే కొందరు ఓట్ల కోసం వస్తారు. ఎవరెన్ని చెప్పినా మీరు ఆలోచించి ఓటు వేయండి. గాదారి కిషోర్ను లక్ష మెజార్టీతో గెలిపిస్తే తుంగతుర్తి యోజకవర్గానికి మొత్తానికి దళితబంధు ఇస్తాం. భయంకరమైన ఉద్యమంతో తెలంగాణ వచ్చింది. సంక్షేమ పథకాలు, పెన్షన్లు తమాషాకు ఇవ్వడం లేదు. పేదల కోసం ఆలోచించి రూ.వెయ్యితో పెన్షన్ ప్రారంభించుకున్నాం.

దశలవారీగా కళ్యాణలక్ష్మీ, పెన్షన్ను పెంచుకున్నాం. రైతు బంధును ఎమ్ఎస్ స్వామినాథన్ ప్రశంసించారు. యూపీ, బీహార్ నుంచి వరినాట్లు వేయడానికి వస్తున్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ 1గా ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడ గోడలపై రాతలు కన్పించేవి. బస్వాపూర్ ప్రాజెక్టు నుంచి నీళ్లు రాబోతున్నాయి. సుమారు రెండు లక్ష ఎకరాలకు నీళ్లు వస్తాయి. తెలంగాణకు ముందు ఎవరైనా మాట్లాడితే నక్సలైట్ ముద్రేసి జైల్లో వేసేవారు. మనతో పొత్తు పట్టుకొని కాంగ్రెస్ ఇక్కడ అధికారంలోకి వచ్చింది. 14 ఏళ్లు మనల్ని గోస పెట్టుకుంది. చెరుకు సుధాకర్ను జైల్లో వేశారు. ప్రాణాలను బలి తీసుకొని తెలంగాణ ఇచ్చారు. ఆనాడు చెంచాగిరి చేసినోళ్లు ఇప్పుడు వచ్చి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ధరణిని రద్దు చేస్తాం అంటున్నారు. అది ఎంత ప్రమాదమో ఆలోచన చేయాలి ధరణి రావడం వల్ల అవినీతి అంతం అయింది. ధరణి రద్దు అయితే అవినీతి రాజ్యం వస్తుంది. మళ్ళీ కొట్లాటలు వస్తాయి. రైతు బంధు కూడా రాదు. ధరణి రైతులకు గుండె కాయ లాంటిది. రైతు బంధు వృధా అని కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నాడు. వాళ్లకు గట్టిగా బుద్ధి చెప్పాలి అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్ మింగుదామనే ఆలోచనతో ఉన్నది..**

'కాంగ్రెస్ గత పదేళ్ల నుంచి అధికారం లేక అవురావుమని ఆకలితో ఉన్నది. ఛాన్స్ ఇస్తే.. గొర్రెల మందపై తోడేళ్లు పడ్డట్లు పడుతాము.. పంటికంటకుండా మింగుతామనే ఆలోచనతో ఉన్నది. నేను ఒకే మాట చెబుతున్నా. కాంగ్రెస్ పార్టీ రెండు మూడు విషయాలు చెబుతున్నది. ధరణి తీసివేస్తామని రాహుల్ గాంధీ, భట్టి విక్రమార్క, పీసీసీ ప్రెసిడెంట్ చెబుతున్నడు. ధరణి తీసుకువచ్చింది ఎవరి కోసం ? ఏ వీఆర్వో, గిర్దావరో నీ భూమి నాకు.. నా భూమి నీకు రాసే తంటా లేదు. ధరణి ముఖ్య ఉద్దేశం రైతుల భూముల మీద ఆఫీసర్ల వద్ద, ప్రభుత్వం మీద ఉండే. ఆ అధికారాన్ని రైతులకే ఇచ్చాం. మీ బొటనవేలు పెడితే తప్ప భూమి మార్పిడి కాదు. దాన్ని ఉంచుకుంటరా.. కాపాడుకుంటారా.. పోగొట్టుకుంటర మీ ఇష్టం.

**సామెత చెప్పి నవ్వించిన సీఎం..**

సభలో సీఎం కేసీఆర్ సామెత చెప్పి నవ్వించారు.. 'ఒక ఊళ్లో, ఇంట్ల జల్ది జల్ది పోతా ఎగిర్తపు సుట్టం వచ్చిండట. ఇంట్లో పెద్దవ్వ ఉండి.. పోతెపోతవ్ బిడ్డ బుక్కెడు సలిబువ్వ తినిపోతవా అని అన్నదట.. ఎందుకు పెద్దవ్వ సలి అన్నం తింటా.. ఉడుకయ్యేదాక ఉంటా అన్నడ' అన్నారు. 'కిశోర్ ఏంటున్నడు నాతోని.. అన్నా తిరుమలగిరి మండలం ఇచ్చారు. నాకు సంతోషంగా ఉంది. అది విజయం సాధించింది. మిగతా నియోజకవర్గం మొత్తం పెడతవా? పెట్టవా అంటున్నడు. ఇది బాగా పేదరికం ఉన్న ఏరియా.. పెట్టాలని మాట్లాండిడు. నేను ఒక్కటే మాట మనవి చేస్తున్నా. కిశోర్ తెచ్చిన నీళ్లు.. చేసిన సేవకు లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలి. అందరూ బిడ్డలు కలిసి గెలుపుకోసం కృషి చేయాలి. కిశోర్ పట్టుదల ఉన్న మనిషి. ఉద్యమంలో మొదటి నుంచి నాతో ఉన్నడు. పోలీసుల దెబ్బలు తిన్నడో.. జైలుకు కూడా పోయిన వ్యక్తి. పట్టుబట్టి నా ఏరియాను అభివృద్ధి చేసుకోవాలని నాతో పోరాటం చేసి అభివృద్ధి చేశాడు. కిశోర్ను భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆ సారి గెలిపిస్తే మొత్తం తుంగతుర్తికి దళితబంధు అమలు చేస్తాం' అన్నారు.

ధరణితోనే రైతుబంధు డబ్బులు వస్తున్నయ్. వరి ధాన్యం వస్తే డబ్బులు వస్తున్నయ్. ధరణి తీసివేస్తే వీఆర్వోలు, అధికారుల రాజ్యం వస్తుంది? పహాణి నఖల్ల కోసం తిరగాలా? రైతుబంధు రూ.10వేలు వచ్చేది ఉంటూ రూ.3వేలు లావో అంటారు. మళ్లీ దోపిడీ దొంగల రాజ్యం.. ధరణి ఉండి రైతులకు అధికారం ఉండాలా? ప్రజలు టాక్స్ కట్టిన డబ్బులను రైతుబంధు ఇచ్చి వేస్ట్ చేస్తున్నరి అంటున్నరు. పీసీసీ అధ్యక్షుడు చెబుతున్నడు.. 24 గంటలు ఇచ్చి కేసీఆర్ దుబారా చేస్తున్నడు.. మూడు గంటల కరెంటు సరిపోతది అంటున్నడు. ఇంత కిక్కిరిసన సభ కిశోర్ భారీ మెజారిటీతో గెలిచిపోయిండని అర్థమైంది. నన్ను, కిశోర్ను ఆశీర్వదించేందుకు వచ్చినందుకు ధన్యవాదాలు' తెలుపుతూ ప్రసంగాన్ని ముగించారు.

## కోదాడలో రూ.10కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తాం

కోదాడ, అక్టోబర్ 29 (మనం న్యూస్): రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ జరగాలని సీఎం కేసీఆర్ అన్నారు. కోదాడలో ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని.. ఏం చేశారు, భవిష్యత్లో ఏం చేస్తారు అని ఆలోచించాలన్నారు. ఓటు మన భవిష్యత్ ను తీర్చిదిద్దే బ్రహ్మాస్త్రమని పంట పొలాలు ఎండాలా, పండాలా అనేది ఓటు నిర్ణయిస్తుందని చెప్పారు. తెలంగాణ రాక ముందు సాగర్ నీళ్ల కోసం రైతులు తన దగ్గరకు వచ్చారని.. 24 గంటల్లో రైతులకు నీళ్లు ఇవ్వాలని అప్పటి ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చానని చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు పేరుకు తెలంగాణ.. ప్రభుత్వం పెట్టుకున్న పేరు నందికొండ ప్రాజెక్టు అని ఏలేశ్వరం దగ్గర కట్టాల్సిన ప్రాజెక్టును గోల్మాల్ చేసి దిగువన కట్టారన్నారు. తాను మాట్లాడేంత వరకు మన రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కుల గురించి ఎవరూ మాట్లాడలేదని తెలిపారు. పంటపొలాలకు సంపూర్ణంగా నీరు అందించే బాధ్యత తనదని.. బీసీల చైతన్యం చూపించాల్సిన బాధ్యత కోదాడ ప్రజలపై ఉందని కెసిఆర్ అన్నారు. కోదాడలో రూ.10కోట్లతో బీసీ భవన్ నిర్మిస్తామని సిఎం అన్నారు. గతంలో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేశానని.. కాలవలకు నీరు రాక ప్రజలు ఇబ్బంది పడేవారని.. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామ రక్ష అన్నారు. కోదాడకు కాళేశ్వరం నీళ్లు రాలేదని కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క చెబుతున్నారని.. కాని, మూడేళ్ల నుంచి కోదాడకు నీళ్లు వస్తున్నాయని కెసిఆర్ చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో కర్ఫ్యూ, కరువు రాలేదన్నారు. రైతులకు 3గంటల కరెంట్ చాలు అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 5 గంటల కరెంట్ ఇస్తోందని చెప్పారు. రైతుబంధు వృథా అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారని, కాంగ్రెస్ వస్తే ధరణి తీసేస్తామని భట్టి విక్రమార్క చెబుతున్నారని.. ధరణి తీసేస్తే రైతుబంధు, రైతు బీమా ఎలా వస్తుందని.. ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లోకి ఎలా వస్తాయని ప్రశ్నించారు.బిఆర్ఎస్ మరోసారి గెలిపిస్తే రైతుబంధును రూ.16వేల వరకు పెంచుతామని కెసిఆర్ చెప్పారు.

## కరీంనగర్లో కాషాయ జెండా రెపరెపలాడిస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీకి మద్దతిచ్చి, అవినీతి, అక్రమాల పార్టీలను మట్టి కరిపించాలి.. బీజేపీ ప్రభుత్వంలో బిసి ముఖ్యమంత్రిని చేస్తామన్న హోం శాఖ మంత్రి అమిత్షా ప్రకటనతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిక్కుతోచని స్థితిలో వ్యాఖ్యలకు పాల్పడుతున్నాడు.. కులం కన్న గుణం ముఖ్యమని వ్యాఖ్యానించాడు.. ఆయనకు ఇప్పుడు గుణం గుర్తుకువస్తోందా..? గుణమే ముఖ్యమన్న కేటీఆర్ ఎంత మంది గుణవంతులకు బీఆర్ఎస్లో టికెట్లిచ్చారో ప్రకటించాలి.. బిసి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం అంటేనే కేటీఆర్ అసహనంతో కూడిన వ్యాఖ్యలు చేశారు.. దీనికి యావత్ బిసి ప్రజలకు కేటీ ఆర్తో పాటు కేసీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి..'' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఆదివారం కరీంనగర్జిల్లా కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాషాయజెండా రెపరెపలాడడం, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పరచడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా ఏ పార్టీ ప్రకటించని విధంగా బిసిని ముఖ్యమంత్రి చేస్తామని బీజేపీ అధిష్టానం ప్రకటించిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీగా బిసి వర్గంలోని పేదరికం నుంచి వచ్చిన నాయకుడే ముఖ్యమంత్రి కానున్నారన్నారు. పేదల పక్షాన ఆలోచించే బీజేపీ కావాలో.. పేదలను మోసం చేసే బీఆర్ఎస్ పార్టీ కావాలో.. ప్రజలు నిర్ణయించుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఏకమై బీజేపీని నిలువరించేందుకు కుట్రలు పన్నుతున్నాయని, వారెన్ని ఎత్తుగడలు వేసినా, ప్రజల మద్దతుతో తాము ప్రభుత్వాన్ని ఏర్పరచడం ఖాయమని సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలు రాగానే బీఆర్ఎస్, ఎంఐఎంల మధ్య కొత్త బంధాలు, సంబంధాలు పుట్టుకొస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో గెలవడానికి వావి వరసల్లేకుండా అక్రమ వరసలు కలుపుకునే సిగ్గులేని పార్టీలు బీఆర్ఎస్, ఎంఐఎలని తీవ్రంగా విమర్శించారు. పేదలంతా బీజేపీ పక్షాన ఉన్నారని, ముస్లింలోని మేధావులు సైతం బీజేపీ పక్షాన ఉన్నారని తెలిపారు. కరీంనగర్లో పోటీ చేస్తామని ప్రగల్భాలు పలికిన ఎంఐఎం నాయకులు ఇప్పుడు నోరెందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నుంచి ఎంఐఎంకు పెద్ద మొత్తంలో డబ్బుల సంచులు అం దాయని సంజయ్ ఆరోపించారు. కులం కాదు.. గుణం ముఖ్యమని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను సంజయ్ ఖండించారు. కెటిఆర్ చేసిన వ్యా ఖ్యలను బట్టి బీసీల్లో గుణం ఉండదా? కేసీఆర్ కుటుంబానికి మాత్ర మే గుణం ఉన్నట్లా? ఆయనకు ఎంత అహంకారం? ఇది పేదలను, బీసీలను పూర్తిగా అవమానించడమేనని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కొడుకులో అహంకారం ఎక్కువైంది. బీసీలను సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించిన వెంటనే కులం కాదు.. గుణం ముఖ్యమని అన్నారంటే.. బీసీలను ఎంతగా అవమానిస్తున్నారో ప్రజలు ఆలోచించాలని సూచించారు.

## కాంగ్రెస్కు నాగం రాజీనామా

హైదరాబాద్, అక్టోబర్ 29 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్నేత నాగం జనార్ధన్రెడ్డికి బీఆర్ఎస్ నుంచి ఆహ్వానం అందింది. మంత్రులు కేటీఆర్, హరీశ్రావు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తదితరులు ఆదివారం సాయంత్రం నాగం జనార్దన్రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను బీఆర్ఎస్లోకి ఆహ్వానించారు. మంత్రుల ఆహ్వానం పట్ల నాగం సుముఖత వ్యక్తం చేశారు. భేటీ అనంతరం మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ... తమ ఆహ్వానాన్ని మన్నించిన నాగం జనార్ధన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తరపున ఆయన సూచన మేరకు నాగం జనార్ధన్రెడ్డిని బీఆర్ఎస్లోకి ఆహ్వానించాం. పార్టీలో వారికి, వారి అనుచరులకు సముచిత స్థానం ఉంటుంది. సీఎం కేసీఆర్, నాగం చిరకాల మిత్రులు. వారిద్దరిది 40ఏళ్ల స్నేహం. మొదటి నుంచి ఆయన పుట్టు తెలంగాణ వాది. అందరం సమష్టిగా ఎన్నికల్లో కలిసి పనిచేస్తాం అని వెల్లడించారు. మంత్రులు కేటీఆర్, హరీశ్రావు నన్ను బీఆర్ఎస్లోకి ఆహ్వానించారు. త్వరలోనే ఆ పార్టీలో చేరతా. కార్యకర్తల కోరిక మేరకు కాంగ్రెస్కు రాజీనామా చేశా. కాంగ్రెస్ అధ్వాన్న స్థితిలోకి వెళ్లింది. చేవెళ్ల కాంగ్రెస్ సభకు 50వేల మందిని తరలించాం. ఉదయ్పూర్ డిక్లరేషన్ను కాంగ్రెస్ తుంగలో తొక్కింది. నాకు టికెట్ ఎందుకు రాలేదని రేవంత్రెడ్డిని ప్రశ్నిస్తే.. సునీల్ కనుగోలు టీం సర్వే ఆధారంగా టికెట్ ఇచ్చామని చెప్పారు. మొదటి నుంచి జెండా పట్టుకొని పనిచేసిన వారికి టికెట్ ఇవ్వకుండా.. డబ్బులు ఉన్నవారికే టికెట్ ఇస్తున్నారు. నాగర్కర్నూల్ భవిష్యత్ కోసం బీఆర్ఎస్లో చేరుతున్నా. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్రెడ్డితో కలిసి పనిచేస్తా అని నాగం జనార్ధన్రెడ్డి తెలిపారు.

## బీసీలను అందరూ మోసం చేశారు..

హైదరాబాద్, అక్టోబర్ 29 (మనం న్యూస్): బీసీలను అందరూ మోసం చేశారని.. బీసీ ముఖ్యమంత్రిగా ప్రకటించి వారికి అండగా నిలిచింది బీజేపీ మాత్రమేనన్నారు. అన్ని బీసీ కులాలు, సంఘాలు బీజేపీకి మద్దతు తెలుపుతున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక బీసీ కమిషన్ను ఏర్పాటు చేశామన్నారు. సీఎం కేసీఆర్పై కిషన్ రెడ్డి సెటైర్లు వేశారు. దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని సీఎం కేసీఆర్ వెనున్నపోటు పొడిచారని విమర్శించారు. మొదటి అయిదు సంవత్సరాల్లో ఒక్క మహిళా మంత్రికి కూడా చోటు కల్పించలేదని మండిపడ్డారు. ఎస్సీ సబ్ ప్లాన్, బీసీ సబ్ప్లాన్ ఏమైందో ఇప్పటికీ తెలియదని దుయ్యబట్టారు. బీసీలకు అన్యాయం చేసిన చరిత్ర కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్లో ఆదివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తొలి నుంచి సామాజిక న్యాయం చేసిన పార్టీ బీజేపే పేర్కొన్నారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేసిన ఘనత తమదేనని చెప్పారు. దమ్ము, ధైర్యం కలిగిన పార్టీ బీజేపేనని, హామీ ఇస్తే అమలు చేసే సత్తా ఉన్న పార్టీ తమదని అన్నారు. ఆదివాసీ సామాజిక వర్గానికి చెందిన మహిళను బీజేపీ రాష్ట్రపతిని చేసిందని ప్రస్తావించారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం వస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ పెంచాతామని హామీ ఇచ్చారు.

## అప్పులపాలు చేశారు

(మొదటిపేజీ తరువాయి)

నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే నేడు కేసీఆర్ కుటుంబం ఎంజాన్ చేస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లాలోని సంగారెడ్డి నియోజకవర్గ అభ్య ర్థి తూర్పు జయప్రకాష్రెడ్డి, మెదక్ నియోజకవర్గ అభ్యర్థి మైనంపల్లి రోహిత్లను గెలిపించాలంటూ బహిరంగ సభ ర్యాలీల్లో పిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి, బట్టి విక్రమార్కలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ నాడు ఇందిరాగాంధీ ఇక్కడి నుండి గెలిస్తే దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. నాడు ప్రజలకు నౌకరీలు కల్పించేందుకు బాటలు వేస్తే నేడు బీజేపి సర్కార్ అమ్ముతూ వస్తుందన్నారు. నాడు పేదోళ్లకు విద్యనందించేందు కు కాంగ్రెస్ ప్రయత్నిస్తే నేడు రాష్ట్రంలోని కేసీఆర్ కుటుంబం ఒక్కటే అభివృద్ధి చెందుతుందన్నారు. ఆరు గ్యారంటీలు ముమ్మాటికీ కాంగ్రెస్ను అధికారంలోకి తీసుకురావడం ఖాయమన్నారు. ఉద్యమం పేరుతో ఎంతో మందిని పొట్టన పెట్టుకున్న కేసీఆర్ నిరంకుశతావన్ని అణిచి వేసే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇస్తే నేడు బిఆర్ఎస్ పదవులు అనుభవిస్తుందన్నారు.

**సంగారెడ్డిలో జగ్గారెడ్డి, మెదక్లో రోహిత్లు గెలవడం ఖాయం**

పిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లు గడిచినా ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చిన పాపాన కేసీఆర్ సర్కార్ పోలేదన్నారు. కర్ణాటకలోని ఐదు గ్యారంటీలను అపహాస్యం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు బస్సుల్లో వచ్చేందుకు సిద్ధమా అని ప్రశ్నించారు. కర్ణాటకకు వెళ్తూ వెళ్తూ మేడిగడ్డనూ పరిశీలిద్దామన్నారు. కిరాయి మనుషులతో కర్ణాటకలో అభివృద్ధి లేదంటూ చేస్తున్న ప్రచారం బట్టబయలైందన్నారు. సీఎం కేసీఆర్కు తాను సూటిగా సవాల్ విసురుతున్నానని.. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి విసిరిన సవాలుకు మీరు సిద్ధమా? అని ప్రశ్నించారు. బస్సు సిద్ధంగా ఉంది.. గజ్వేల్ ఫామ్ హౌస్కు రావాలా.. ప్రగతి భవన్కు రావాలో చెప్పండి అని నిలదీశారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి, మెదక్లో రోహిత్లు గెలవడం ముమ్మాటికీ ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరతామని.. సంగారెడ్డిలో జగ్గారెడ్డిని 50వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మల, హనుమంతరావు, సురేష్ షెట్కార్, కుసుమ కుమార్, మాణిక్యం ఠాక్రే, బోస్రాజు తదితరులు పాల్గొన్నారు.



## కేరళ వరుస పేలుళ్లతో కేంద్రం అప్రమత్తం

(మొదటిపేజీ తరువాయి)

ముందు కేథలిక్ చర్చి హమాస్ను ఖండించింది. కేరళలో జరిగిన ర్యాలీలో హమాస్ మాజీ చీఫ్ ప్రసంగించిన తీరు, ఆయనకు మద్దతుగా నినాదాలు చేయడం సరికాదని చర్చి తరపున పేర్కొన్నారు. ఉగ్రవాదులను కీర్తించకూడదు. ఇప్పుడు ప్రార్థనా సమావేశంలో చర్చిపై దాడి జరిగింది. మలప్పురంలో హమాస్కు మద్దతుగా జమాతే ఇస్లామీ అసోసియేట్ ఆర్గనైజేషన్ ర్యాలీని చేపట్టింది. ఈ పేలుడులో ఉగ్రవాద కోణం కనిపిస్తోంది. భయాందోళనకు గురిచేసేందుకే చర్చిలో ఈ దాడికి పాల్పడ్డారని చెబుతున్నారు. ఆదివారం ప్రార్థనా సమావేశంలో చర్చిలో 1000 మంది ఉన్నారు. ఈ సమయంలో కొంతమంది యూదులు కూడా అక్కడ ఉన్నారని కూడా చెప్పుతున్నారు. కేరళలో జరిగిన హమాస్ ర్యాలీలో హమాస్ నాయకుడు విషం చిమ్మినట్లు తెలుస్తోంది. హమాస్ నాయకుడు యూదులపైనే కాకుండా హిందువులపై కూడా విషం చిమ్మాడు. వారి నిర్మూలన గురించి మాట్లాడాడు. ఇక కేరళ గురించి మాట్లాడితే ఇక్కడ ఉగ్రవాద సంస్థల అనుమానితులు తరచుగా పట్టుబడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కూడా సీరియస్గా వ్యవహరిస్తోంది. హోంమంత్రి అమిత్ షా సీఎం పినరయి విజయన్తో ఫోన్లో మాట్లాడి ఘటనపై సమాచారం తీసుకున్నారు.

## కెడిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు



తిమ్మాపూర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి వివిధ పార్టీలకు చెందిన యువకులు ఆదివారం తిమ్మాపూర్ ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, బిఆర్ఎస్ మేనిఫెస్టో, ఎమ్మెల్యే రసమయి చేపట్టిన అభివృద్ధి పనుల పట్ల ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు దుంద్ర రాజయ్య యాదవ్, నాయకులు గంకిడి పాపిరెడ్డి, మాతంగి లక్ష్మణ్, ఎడ్ల బుచ్చిరెడ్డి, నగు నూరి బాపు, మాతంగి అంజయ్య, మాదన రాజేందర్, గాజ సాగర్, గడ్డి రమేష్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, గడ్డి సంపత్, ఆడిచర్ల సంపత్, నవీన్, మాతంగి ప్రవీణ్, ఉషకోయల రమేష్, రేణిగుంట శ్రీనివాస్, కాసం లక్ష్మారెడ్డి, చిలుకూరు స్వామితో పాటు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బిసి ముఖ్యమంత్రి సరే.. బిసిల జనగణనేది...?

- బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీధర్



కరీంనగర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే తెలంగాణలో బిసినే ముఖ్యమంత్రిగా నియమిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి పదవికి బిసినే ప్రకటించిన బిజెపి, కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఇంత వరకు బిసి కులాల జనగణన ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. బిసి ముఖ్యమంత్రి నిర్ణయం ఆ పార్టీ రాజకీయ ఎత్తుగడగా పేర్కొన్నారు. బిసిల కుల జనగణన చేపట్టాలని ఎన్నో ఏళ్లుగా దేశ వ్యాప్తంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్నో ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కనీస స్పందన చూపకుండా, రాజకీయ ప్రయోజనాల కోసమే ఇప్పుడు బిసి ముఖ్యమంత్రి నినాదాన్ని బిజెపి నాయకులు ఎత్తుకుంటున్నారని శ్రీధర్ విమర్శించారు. బిసిలకు జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం కేంద్ర ప్రభుత్వం కు ఇష్టం లేదని పేర్కొన్నారు. మరోసారి బిసిలను మోసం చేసేందుకే ఇప్పుడు బిసి ముఖ్యమంత్రి అని పేర్కొంటూ బిసిల ఓట్ల కోసం కొత్త ఎత్తుగడలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిజెపికి బిసిలపై నిజమైన ప్రేమ ఉంటే బిసిల కుల జనగణన చేపట్టి, చట్ట సభల్లో జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని, అలాగే కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

- సిరిసిల్ల పట్టణ సి.ఐ ఉపేందర్



రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్, 29 (మనం న్యూస్) ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని పట్టణ సిఐ ఉపేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను శాంతియుత వాతావరణంలో పారదర్శక, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని, ప్రజలకు ధైర్యాన్ని కల్పించడానికి ఆదివారం రోజున సిరిసిల్ల పట్టణంలోని నేతన్న చౌక్ వద్ద నుండి పెద్దబజార్,రాళ్ళ బావి, శాంతి నగర్, సిద్ధార్థ నగర్,అంబేద్కర్ నగర్,విద్యానగర్,గీత నగర్,పోలీస్ స్టేషన్ వరకు బిఎస్ఎఫ్ బలగాలు, జిల్లా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలలోఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే ఫ్లాగ్ మార్చ్‌లు అన్ని ప్రాంతల్లో నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలక పాత్రను పోషిస్తాయని ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రాల నందు సాయుద బలగాలతో కూడిన బిఎస్ఎఫ్ సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆర్ ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది, బిఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన డిఎస్పీ



సిర్పూర్ టి అక్టోబర్29( మనం న్యూస్)అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రంలోని సిర్పూర్(టీ) నామినేషన్ కేంద్రాన్ని ఆదివారం కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామీనేషన్ కేంద్రం నుండి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాట్లు చేసేందుకు ఆదేశించారు.నామినేషన్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధులను పోలిసుసిబ్బంది పకడ్బంధీగా నిర్వహించాలని సూచించారు.ఆయన వెంట తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ దీకోండ రమేశ్ మరియు రెవెన్యూ,పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేను గెలిస్తే చల్లూరును మండలంగా చేస్తా

వీణవంక, అక్టోబర్ 29, (మనంన్యూస్): హుజురాబాద్ శాసనసభ సభ్యుడిగా నన్ను గెలిపించాలని,నేను గెలిచిన వెంటనే చల్లూరు ను మండలంగా ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని చల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కౌశిక్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వము ఎన్నో సంక్షేమపథకాలు ప్రజల సంక్షేమంకోసం ప్రవేశపెట్టి అమలు చేసిందని గత పది ఏళ్ల క్రితం తెలంగాణ ఏర్పడితే చీకటిమయం అవుతుందని అన్నవారే నేడు తెలంగాణ వెలుగులు చూసి ఆశ్చర్యపోతున్నారని అన్నారు. దేశంలోనే రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా నిలబెట్టిన గొప్ప నాయకుడు సీఎం కెసీఆర్ అని,కొత్త మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కెసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలంతా కెసీఆర్ వెంటే నడుస్తున్నారని, మూడవ



సారి కూడా బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాబోతుందని స్పష్టం చేశారు. 5 లక్షల రూపాయలు ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని 15లక్షల వరకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం కెసీఆర్‌కు ప్రజలపై ఉన్న ప్రేమేననిఅన్నారు. గృహలక్ష్మీపథకం కింద 3లక్షల రూపాయల రుణాన్ని కూడా అందిస్తున్నామనితెలిపారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి మీరుణం తీర్చుకుంటున్నానని కోరారు. తదుపరి వివిధ గ్రామాలలోని బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కౌశిక్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, జడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నాగిడి సంజీవరెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ వాలబాలకిషన్‌రావు, గ్రామ సర్పంచ్ పుదలి జ్యోతి రమేష్, ఎంపీటీసీ సవిత మల్లయ్య, నాయకులు జక్కు నారాయణ, రమణారెడ్డి, గోపాల్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు గులాబీ జెండా

- గెలిచిన వెంటనే పెండింగ్ పనులు పూర్తి చేస్తా
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు

వేములవాడ, అక్టోబర్, 29 (మనం న్యూస్): వేములవాడ మున్సిపల్‌లో విలీనమైన గ్రామాల్లో ఉన్న పలు పెండింగ్ పనులను, సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా వీలైన గ్రామాలలో గడపగడపకు గులాబీ జెండా కార్యక్రమాన్ని ఆదివారం రోజున జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి శాత్రాజుపల్లి 1,2,3 వార్డులతో పాటు నాంపల్లిలోని 5,6వ వార్డుల్లో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వెళ్లిన చల్మెడ లక్ష్మీ నరసింహారావును వార్డుల్లోని మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలు రోడ్డు, డ్రైనేజీలు, కుల సంఘాల భవనాలు, మహిళ సంఘాల భవనాలు అవసరం ఎంతో ఉందని, బీడీ కార్మికుల పి.ఎఫ్ వంటి మహిళ సోదరీమణుల సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చారని, తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పి సీఎం కేసీఆర్‌ను 3వ సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, ఎంపీపీ బండ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్లు తిరుపతి రెడ్డి, సల్మాన్ రెడ్డి, కృష్ణ దేవరావు కౌన్సిలర్లు , జయ సలీం, నిమ్మశెట్టి విజయ్, జడల లక్ష్మి-శ్రీనివాస్, నీలం కల్యాణి-శేఖర్,ఇప్పపూల అజయ్, సిరిగిరి రామచంద్రం, మారం కుమార్, కో-ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, సువర్ణ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యాదవులకు అన్యాయం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం

- తెలంగాణ రాష్ట్రంలో యాదవ,కురుమ కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలి
- గొర్ల కాపరుల సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదరిశ మారం తిరుపతియాదవ్



ముత్తారం, అక్టోబర్ 29, మనం న్యూస్ : ముత్తారం మండల కేంద్రంలో ఆదివారం ముత్తారం మండల యాదవ సంఘం మండలాధ్యక్షుడు కాసు తిరుపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గొర్ల కాపర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ హాజరై మాట్లాడుతూ యాదవులకు,తెలంగాణ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవ మరియు కురుమ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకంలో మిగిలి ఉన్న గొర్రెల యూనిట్లను నగదు బదిలీగా మార్చాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 కోట్లు ఉన్న ఎన్సీడీసీ రుణాలను మాఫీ చేయాలన్నారు. జూలై 7 తారీఖున తెలంగాణ ప్రభుత్వం డీడీలు కట్టండి అని బాహాటంగా ప్రకటన చేసింది. 1,20,000 మంది డిడిలు కట్టగా 27 వేల మందికి గొర్రెల పంపిణీ చేశారన్నారు. మిగతా 93 వేల మందికి ఇవ్వలేదన్నారు. లక్ష 20 వేల మందికి గాను 525 కోట్ల రూపా4యలు డీడీల రూపకంలో తీసుకొని 461 కోట్ల రూపాయల విలువ చేసి గొర్ల యూనిట్లను పంపిణీ చేయడంలో ఆంతర్యం ఏమిటి అని అన్నారు. ఇప్పటికైనా మునుగోడులో ఏ విధంగానైతే నగదు బదిలీ రూపంలో పంచా రో,అదేవిధంగా పంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు కూడా ఉమ్మడి జిల్లా కేంద్రంగానే గొల్ల కురుమల ఆఫీసులు ఉండడంపై తీవ్రంగా మండిపడ్డారు. నూతన జిల్లాలకు యూనియన్లను పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకపోవడం తెలంగాణ ప్రభుత్వం యొక్క ఆసమర్థత గొల్ల కురుమలపై ఎంతవరకు ఉందో తెలుసుంది అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గొల్ల కురుమలను రాష్ట్రవ్యాప్తంగా పెద్ద మోసం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు పశు సంవర్ధక శాఖ యాదవ సంఘం ఫెడరేషన్ తరపున వేలకోట్ల విలువ చేసే భూములు ఉండే తెలంగాణ ప్రభుతోవం వచ్చాక 100 కోట్ల ఆస్తులు కూడా లేవన్నారు ఇన్ని ఆస్తులను దిగమింగి యాదవులను మేం అది చేసిన మేము ఇది చేసినం అని తెలంగాణ ప్రభుత్వం మాటలను నమ్మబలికే కార్యక్రమం తీసుకువస్తా ఉంది అన్నారు. ఇప్పటికైనా నగదు రూపంలో పంపిణీ చేయకపోతే నవంబర్ రెండున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయబోతున్నామన్నారు. ముత్తారం మండలంతో సహా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమలు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల యాదవ సంఘం అధ్యక్షుడు కాసు తిరుపతి యాదవ్,గౌరవ అధ్యక్షుడు మారేడు గుండా రాజయ్య,.యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బక్కతట్ల కుమార్‌యాదవ్, గ్రాడ్యుయేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్కల జితేందర్‌యాదవ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు, తాత సదానందంయాదవ్, జంగా కొమురయ్యయాదవ్, నాయకులు పెద్దమ్మల గట్టయ్యయాదవ్,మారం రఘుయాదవ్, తదితరలుఉ పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలి

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష
- బీఎస్పీలో చేరిన సుల్తానాబాద్ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మాజీ వార్డ్ మెంబర్లు

సుల్తానాబాద్, అక్టోబర్ 29, మనం న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో పెద్దపల్లిలోని స్వగృహం నందు ఆదివారం సుల్తానాబాద్ పట్టణానికి చెందిన జువ్వాజి సంపత్, మాజీ వార్డ్ మెంబర్, పోలు శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్, మెరుగు కృష్ణ,ఆరేపల్లి రాహుల్, దూడెం రమేష్, ఉస్తేం సాగర్‌తో పాటు పలువురు నాయకులు,యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరగా వారికి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, పార్టీలు ప్రజల వద్ద నుండి దోసుకున్న సొమ్ముతో ప్రజలను మభ్యపెట్టడానికి ఇంటింటికి వస్తారన్నారు. నోట్ల కట్టలకు ఓట్లు అమ్ముకుంటే తిరిగి బానిస లాగా మిగిలి పోవాల్సిందేనని,ఈ సారి ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, సుల్తానాబాద్ మండల కోశాధికారి ఆల్లేపు చంద్రశేఖర్, రోహిత్, మేకల రాజయ్య, పోలు రాము, చొప్పరి సాయి,ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన అడవిశ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ బర్ల రాధ,చంద్రమౌళి






- మాజీ సర్పంచ్ చేరికతో ముత్తారం మండలంలో ఊపందుకున్న బిఆర్ఎస్

ముత్తారం, అక్టోబర్ 29, మనం న్యూస్ : ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ బర్ల రాధా,చంద్రమౌళి,వారి కుమారులు రూపేష్, రూనిల్, బిరుదు రాజయ్య వారితో పాటు 20 మంది ఆదివారం, బిఆర్ఎస్‌లో చేరారు. మంథని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ప్రభుత్వం,సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆయనకు అండగా నిలువాలని బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపుకోసం తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంథని గడ్డపై గులాబీజెండా ఎగురడం,మధన్న గెలుపు ఖాయమని వారు తెలిపారు.

## ఆదర్శ నూతన అధ్యక్షునిగా చెరుకు శివకుమార్ గౌడ్



శంకరపట్నం, అక్టోబర్ 29, (మనం న్యూస్): మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఆదర్శ యూత్ గౌరవ అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం నిర్వహించారు. నూతన అధ్యక్షులుగా చెరుకు శివకుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా బొంగోని అభిలాష్, గుర్రం వంశీ ఉపాధ్యక్షులుగా, రావుల సుధీర్, బొంగోని శ్రీకాంత్, మొలంగూరు శ్రీధర్, మని సాయి, కోశాధికారిగా తోట అరవింద్. కార్యదర్శులుగా ఆనంద్, రాకేష్‌రెడ్డి, ప్రణీత్, గుర్రం అభిరాత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు వంగోజు సంపత్ ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన గౌరవ అధ్యక్షులు ఏనుగుల అనిల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఎన్నికల్లో అక్రమాలపై ఫిర్యాదులకు సీ-విజిల్ యాప్

- కోడ్ ఉల్లంఘనలపై టెక్నాలజీ సహాయంతో నిఘా
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 29, (మనం న్యూస్) అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగస్తోందని ఎన్నికల వేళ జరిగే అక్రమాలను పౌరులు ఎప్పటికప్పుడు సీవిజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఎవరైనా కోడ్‌ను ఉల్లంఘించినా ఆ ఘటనలను ఈ యాప్‌ద్వారా తెలియజేయవచ్చని అన్నారు. ఆ యా పార్టీల అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు వంటి వివరాలను నేరుగా 'సీ-విజిల్' యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని అలాగే లౌడ్ స్పీకర్లు వాడినా, మతాలు, కులా లను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినా, పర్మిషన్ లేకుండా ఎన్నికల ర్యాలీలు నిర్వహించినా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చ ని తెలిపారు. ఈ యాప్ను గూగుల్, యాపిల్ ప్లే స్టోర్ల నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న అక్రమాల ను పొందుపరచవచ్చన్నారు. ఈ యాప్ను ఇప్పటికే పది లక్షల మంది పౌరులు డౌన్లోడ్ చేసుకున్నారుని ఆయన అన్నారు. అ లాగేఈ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై పది నిమిషాల వ్య వధిలోనే సంబంధిత అధికారులు అక్కడికి వచ్చి తగిన చర్య లు తీసుకుంటామని తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో, వ్యవస్థలో జవాబుదారీతనం పెరుగుతుందని అన్నారు.

## కేటీఆర్ కోటలు బద్దలు కొడుదాం

- సిరిసిల్ల బీజేపీ అభ్యర్థిని రాణి రుద్రమ

సిరిసిల్ల, అక్టోబర్ 29, (మనం న్యూస్): కేటీఆర్ కోటలు బద్దలు కొడుదామని సిరిసిల్ల బీజేపీ అభ్యర్థిని రాణి రుద్రమ అన్నారు. బీజేపీ శాసన సభా బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ సిరిసిల్ల లో బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణతో కలసి ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాణి రుద్రమ మాట్లాడుతూ సిరిసిల్ల నియోజక వర్గం తనకు కొత్త కాదని సిరిసిల్లతో తనకు ఎనలేని అనుబంధం వుందన్నారు. మంత్రి కేటీఆర్ స్థానిక తెరాస నాయకులతో దాడులు చేయిస్తూ బీజేపీ కార్యకర్తలపై బలవంతపు కేసులు వేస్తున్నారన్నారు. తాను సిరిసిల్లలో పుట్టక పోయిన తనకు సిరిసిల్లతో ఎనలేని సంబంధాలు ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజలు తెరాసకు తగిన బుద్ధి చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డభోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వొడితెల సతీష్‌కుమార్ ప్రచారం

- మంగళ హారతులు, బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు
- పనిముట్లతో స్వాగతం పలికిన వివిధ కుల సంఘాల సభ్యులు





చిగురుమామిడి, అక్టోబర్ 29, (మనం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆదివారం చిగురుమామిడి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించగా ఆయా గ్రామాల మహిళలు మంగళ హారతులు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు సతీష్‌కుమార్‌పై పూల వర్షం కురిపిస్తూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బొమ్మనపల్లి గ్రామంలో కుల వృత్తుల వారిగా గీత కార్మికులు, మత్స్య కార్మికులు, శాలివాహనులు వారి పనిముట్లతో స్వాగతం పలుకుతూ, ప్రచార కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ప్రచార కార్యక్రమంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కేవలం బిఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తోన్న ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కెసిఆర్ సహకారంతో చిగురుమామిడి మండలంలోని అనేక అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధి, అమలు చేయని సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమలవుతోన్న సంక్షేమ పథకాలతో పాటు మరింత సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే బిఆర్ఎస్‌కు మద్దతివాలని సతీష్‌కుమార్ అన్నారు. హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి, మాజీ మంత్రి పెనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దేశిని చిన మల్లయ్య తెలంగాణ రాష్ట్రం కోసం పరి తపించిన వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర కోసం పాదయాత్ర చేసిన చరిత్ర గల గ్రామం బొమమనపల్లి అని పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి వొడితల సతీష్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తవినిత శ్రీనివాసరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రైతు సంఘం బాధ్యులు సాంబారి కొమురయ్య, పెనుకుల తిరుపతి, సర్పంచులు పిట్టల రజిత, బెజ్జంకి లక్ష్మణ్, పెద్దపెల్లి భవాని అరుణ్ కుమార్, జక్కుల రవి, చిట్యాల మమత శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, ఎంపిటిసి లు పొత్తూరి సంధ్య, మెడబోయిన తిరుపతి, మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల రమేష్, కొమ్ము కొమరయ్య, బిల్లా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, ఆలయ చైర్మన్ గంధె సంపత్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ గ్రామ శాఖల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## కారు దిగి కాంగ్రెస్‌లోకి సతీష్‌బాబు

- విజయరమణారావు గెలిపే లక్ష్యంగా పనిచేస్తా



ఎలిగేడు, అక్టోబర్ 28, (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి పోతున్నట్లు బిఆర్ఎస్ నాయకులు ఆర్యవైశ్య సంఘం ఎలిగేడు మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు లేదని గత రెండు పర్యాయాలు దాసరి మనోహర్‌రెడ్డి గెలుపు కొరకు తన వంతు కృషి చేశానని అయినా పార్టీలో గుర్తింపు లేదని ముఖ్యంగా గత ఎన్నికల్లో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఎలిగేడు మండల వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతకుంట విజయరమణారావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నట్లు ఆయన తెలిపారు. విజయ రమణారావు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోని 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుంటా అని ఆయన అన్నారు.

## చంద్రబాబునాయుడు విడుదల కావాలని చర్చిలో ప్రార్థనలు



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 29, (మనం న్యూస్): టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ టిడిపి పట్టణాధ్యక్షులు రామగిరి అంకూస్ ఆధ్వర్యంలో ఆదివారం చర్చిలో ఫాస్టర్ సారంగపాణి సమక్షంలో ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయకున్నా వైసిపి, బిజెపిలు కుట్రలు పన్ని కేసుల్లో ఇరికించాయన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో రాజకీయ కక్ష సాధింపు చూశాం, ఇప్పుడు వ్యక్తిగత కక్ష సాధింపులు ఇప్పుడు చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షులు ప్రతాపరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు అంబాల శంకర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బిక్షపతి, సీనియర్ టిడిపి నాయకులు నమిండ్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధుకు అత్యధిక మెజారిటీయే లక్ష్యం

- ప్రచారకమిటీ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్



మంథని, అక్టోబర్ 29, (మనం న్యూస్) : మంథనిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,పెద్దపల్లి జిల్లా జడ్పి చైర్మన్ పుట్ట మధుకు అత్యధిక మెజారిటీ లక్ష్యంగా పనిచేస్తామని బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్ అన్నారు. ఆదివారం మంథని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జననేత పుట్ట మధు ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టారన్నారని ఆయన చేపట్టిన పనులు తమను గెలిపిస్తాయన్నారు. తాను పార్టీ వీడితే ఓర్చుకోలేని కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఆ పార్టీలో జరిగిన భాగోతం అంతా తన దగ్గర ఉందని తాను నోరు తెరిస్తే ఒక్కొక్కరి బతుకులు తెల్లరుతాయన్నారు. ఇక నుండి కాంగ్రెస్ నాయకులు తమ పని తాము చేసుకొని పోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో పుట్ట మధు గెలుపు నల్లేరు మీద నడక లాంటిదే అన్నారు. తనకు ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించిన మధుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఏగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, జంజర్ల శేఖర్, కాసిపేట సాగర్, ప్రభాకర్, ఆసిఫ్‌ఖాన్, పీక మల్లయ్య, బండారు తిరుపతి, కాసిపేట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత బిజేపితోనే సాధ్యం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి



మంథని, అక్టోబర్ 29, (మనం న్యూస్) : మంథని పట్టణంలోని బిజెపి పార్టీ ఆఫీస్‌లో మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్, మహిళ మోర్చా మండల అధ్యక్షులు బోసెల్లి మానిక ఆధ్వర్యంలో సిరిపురం గ్రామానికి చెందిన సుమారు 40 మంది మహిళలు ఆదివారం బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యులు చంద్రపట్ల సునీల్‌రెడ్డి వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళ సాధికారత బిజెపి తోనే సాధ్యం అని మహిళ శక్తి ప్రపంచానికి తెలిపే సమయం వచ్చిందన్నారు. ఆడవాళ్లు అంటే వంట ఇంటికి పరిమితం కాదని చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ ఇచ్చి అరుదైన గౌరవం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చారని ఆయన అన్నారు. మంథనిలో బిజెపి గెలుపులో మహిళలు ముఖ్య పాత్ర పోషించనున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్, పట్టణ ఇంచార్జ్ సబ్బాని సంతోష్,ముత్తారం మండల అధ్యక్షులు పెయ్యాల కుమార్, మండల ప్రధాన కార్యదర్శులు ఆరె ఓదెలు, బిజెవైఎం మండల అధ్యక్షులు చిట్టవేన హరీష్, కెక్కర్ల మహేష్, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయం ప్రారంభం



బోధన్, అక్టోబర్ 29, (మనం న్యూస్): సాలూర మండల కేంద్రంలో మండల బిజెపి కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, సాలూర మండల అధ్యక్షుడు ప్రవీణ్, ఎడపల్లి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, ప్రధాన కార్యదర్శులు నరసింహులు, సాయినాథ్, వాసు, వెంకటేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన ఐల రమేష్

- దాసరి మనోహర్‌రెడ్డి విజయానికి కృషి చేయండి
- ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



సుల్తానాబాద్, అక్టోబర్ 29, (మనం న్యూస్) : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పెద్దపల్లి నియోజకవర్గం నుండి దాసరి మనోహర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఐటి పురపాలక శాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ ఐల రమేష్‌ను నియోజకవర్గ ఇన్చార్జ్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కెటిఆర్‌కు అయిల రమేష్ పుష్పగుచ్చం అందించారు. అనంతరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సారథ్యంలో రాష్ట్రంలో గత పాలకులకు మన ప్రభుత్వం ప్రస్తుతం 9 సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధిని ప్రజలు విశ్వసిస్తున్నారని రానున్న ఎన్నికలలో 100 సీట్లను కైవసం చేసుకొని అధికారం చేపడతామని ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి కార్యకర్త సైనికుల పనిచేసి ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధిని చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి పార్టీ విజయానికి దోహదపడాలని సూచించారు. బీసీ పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఐల రమేష్ మనోహర్‌రెడ్డి విజయానికి కృషి చేయాలని భవిష్యత్తులో తన రాజకీయ భవిష్యత్తుకు తనదే బాధ్యతనని తప్పకుండాఆ సముచిత స్థానం కల్పిస్తానని అన్నారు. మనోహర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,నాయకులు కొమటిపల్లి సదానందం,గుంజ పడుగు హరిప్రసాద్,గొట్టం మహేష్,కొండా సత్యనారాయణ,వేని శెట్టి రాం కుమార్, మహేష్, బైరగోని రవీందర్, కొయ్యడ రమాకాంత్, రమణలతో పాటు పలువురు ఉన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపీల సంక్షేమానికి కృషి చేస్తా

- పేదవర్గాలకు సేవ చేయాలన్నదేనా ఆరాటం
- బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్



మంథని, అక్టోబర్ 29, (మనం న్యూస్) : సేవాస్ఫూర్తితో పేద వర్గాలకు అందించే మీ సేవలకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ హామీ ఇచ్చారు. మంథని మండలంలోని ఆర్ఎంపి పీఎంపీలతో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆర్ఎంపి పీఎంపీలు గ్రామీణ ప్రాంతాల్లో అనేక సేవలు అందిస్తుంటారని వారి సేవాస్ఫూర్తికి తగిన సహకారం అందిస్తానని అన్నారు. మంథని కేంద్రంగా ఆర్ఎంపి పీఎంపీలకు సౌకర్యవంతంగా ఓ భవనం నిర్మిస్తామని సమావేశాలు, ఇతరాత్రా కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా ఉండేలా చూస్తానన్నారు. ఆర్ఎంపీ పీఎంపీలకు శిక్షణ కార్యక్రమాలకు సైతం తనవంతు సహకారం అందిస్తామన్నారు. పేదవర్గాలకు సేవ చేసేలా ఆలోచన చేయాలని హైదరాబాద్‌లో ఓ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఆస్పత్రిని ఏర్పాటు చేసుకుని ఉచితంగా సేవలు అందిస్తోందని వారి సేవలు ఎంతో గొప్పవన్నారు. అలాంటి సేవలు మంథని లాంటి ప్రాంతంలో ఉంటే ఎంతో మంది పేదలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అనేక ఏండ్లు ఈ ప్రాంతంలో పరిపాలన చేసిన కాంగ్రెస్ పాలకులు ప్రజలను పట్టించుకోలేదని, మీలాంటి వాళ్ల సమస్యలను విస్మరించారన్నారు. ఈ సమాజానికి ఏమీ చేయనోళ్లు ఎవరైనా ఉన్నారంటే వాళ్లు కాంగ్రెస్ పార్టీ వాళ్లేనని అన్నారు. తాను ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే ప్రభుత్వం ద్వారా సంక్షేమ ఫలాలను అందించామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇటు ప్రభుత్వం ద్వారా అటు తన సొంతంగా సేవలు అందించేలా ప్రత్యేక ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. సమాజానికి సేవ చేసే వాళ్లు అధికారంలో ఉంటే ఎంత ప్రయోజనం జరుగుతుందో ఆలోచన చేయాలన్నారు. ఆర్ఎంపీ ఎపీఎంపీలు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పేదవర్గాలకు సేవ చేయాలన్నదే తన ఆరాటం, తపన అని ఆ దిశగా తనకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,తగరం శంకర్‌లాల్,బిఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గోశాలలో హేమంత్ జన్మదిన వేడుకలు



కరీంనగర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈసంపల్లి హేమంత్ జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక గిద్దె పెరుమాళ్ల స్వామి ఆలయంలోని గోశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా గోవులకు గడ్డి, ఆకుకూరలు, కూరగాయలను అందించారు. ఈ సందర్భంగా బెజ్జంకి శ్రీకాంత్ మాట్లాడుతూ గో సేవ చేయడం వల్ల పుణ్యం లభిస్తుందన్నారు. పుట్టినరోజు, ఇతర శుభకార్యాల సందర్భంగా అనవసర ఖర్చులకు పోకుండా గోసేవకు పూనుకోవడం శ్రేష్టమన్నారు. హేమంత్ చిన్నతనంలోనే భారతీయ సంస్క తి, సంప్రదాయాలను పాటిస్తూ గోశాలలో పుట్టినరోజు జరుపుకోవడం గొప్ప విషయమని కొనియాడాడు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి అభిలాష్, తిప్పర్తి అభిషేక్, సాయిపవన్, ఆదర్శ్, సందీప్, రాకేష్, బానోతు నిఖిల్, అభిలాష్, విరాజ్, వేణు కుమార్, బిక్కు, భాను ప్రకాష్,హృతిక్, చేతన్, చందు, మహిధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 29, (మనం న్యూస్) : ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారణాల వలన తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి నిర్వహించు ప్రజావాణి కార్యక్రమ వివరాలను ప్రకటించనున్నట్లు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ప్రచారంలో హస్తం హవా

- జోరుగా చేరికల పర్వం
- ఆరు గ్యారంటీ పథకాలపై ధీమా



వేములవాడ రూరల్, అక్టోబర్ 29, (మనం న్యూస్): ప్రజల నీరాజనాలతో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రోజురోజుకు మరింత వేగం పుంజుకుంటోంది. ఒకవైపు చేరికలు, మరోవైపు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆదివారం చెక్కపల్లి, నూకలమర్రి గ్రామాల్లో ప్రజలు డప్పు చప్పుళ్ళతో ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల నుండి దాదాపు 50 మంది యువకులు,పెద్దలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల రైతులకు, ఇటు ప్రజలకు ఎలాంటి లాభం జరగలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే క్వింటల్ వడ్లకు 2500 మద్దతుగా ధర కల్పిస్తామన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 1500 పెట్టుబడి సహాయం అందజేస్తామని పేర్కొన్నారు. అలాగే మర్రిపల్లి ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా గండి తెరిచి నేటికీ పది సంవత్సరాలు పూర్తి అయిన నిర్మాణం చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల కోసమే బిఆర్ఎస్ పార్టీ ఓట్లు వేసుకోవడానికి ప్రజలపై కపట ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. వేములవాడ పరిధిలో ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేయడం వల్లే రైతులకు నీరు విడుదల చేశారన్నారు.తదనంతరం ప్రతి ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు వివరించారు.ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని కోరారు. తదనంతరం మండలంలోని స్థానిక నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఈ ఎన్నికల సమయంలోనే ప్రజలు గుర్తుకొస్తున్నారని కరోణ కష్ట కాలంలో వారికి ఎందుకు గుర్తు రాలేదన్నారు.అలాగే ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా మంజూరు చేయలేదని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి, ప్రజలు ఒక్కసారి ఆలోచించి నాలుగు సార్లు ఓడిపోయిన కరోన కష్ట కాలంలొ తోడుగా ఉండి మన కష్టసుఖాల్లో పాలుపంచుకున్నా బీసీ బిడ్డ ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామగుండంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, అక్టోబర్ 29, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోట వేణు రూపొందించిన సైకిల్ ప్రచార రథాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసీఆర్ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నరని అన్నారు. నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రామగుండం ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత ఓటింగ్ కోసమే ఫ్లాగ్ మార్చ్

● సిఐ కృష్ణ



లక్షెట్టిపేట్, అక్టోబర్ 29, (మనం న్యూస్): ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు సిఐ కృష్ణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఆంధ్ర బోర్ ఏరియా నుంచి అంబేద్కర్ చౌక్‌మీదుగా పాత బస్టాండ్ వరకు కేంద్ర బలగాలు ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకునేలా విశ్వాసాన్ని నింపడానికే ఫ్లాగ్ మార్చ్ అని వివరించారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నికలు సజావుగా జరుగడానికి శాంతి భద్రతల పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని పోలీస్ వ్యవస్థ పౌరులకు రక్షణ కల్పిస్తుందన్నారు. అంతేకాకుండా అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. ఎన్నికలు సజావు జరుగడానికి అందరూ సహకరించాలని కోరారు. పార్టీల నాయకులు, హద్దులు దాటవద్దన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కావతులో లక్షెట్టిపేట్, దండేపల్లి, జన్నారం ఎస్సైలు లక్ష్మణ్, ప్రసాద్, సతీష్ లతో పాటు ఎఎస్సైలు, సుమారు 150 మంది కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ శ్రేణులు



హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 29, (మనం న్యూస్): హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలానికి చెందిన సుమారు వంద మంది బిఆర్ఎన్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అధ్వర్యంలో పార్టీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ప్రణవ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పార్టీలో చేరిన వారిలో మండల ఉప సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు దంసాని తిరుపతి, తరిగొప్పుల నర్సయ్య, పెద్ది హరిశంకర్, పెద్ది అనిల్, పెద్ది శివకుమార్, అముర్త రాజ్కుమార్, కంచర్ల అశోక్, చిగుర్ల కుమార్, ఒట్టె దేవేందర్, మంకు అనిల్, పెద్ది శ్రీధర్ తదితరులున్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మైనారిటీ నాయకులు



తిమ్మాపూర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 8వ డివిజన్‌కు చెందిన సుమారు 50 మంది మైనారిటీ నాయకులు ఆది వారం స్థానిక కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రసమయి మాట్లాడుతూ మైనారిటీలకు కాంగ్రెస్ హయాంలో ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని, సిఎం కేసీఆర్ అయ్యాక మైనారిటీల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సల్ల శారద రవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, వైస్ ఎంపీపీ వీరారెడ్డి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జి వెంకట్ రెడ్డి, నాయకులు సల్ల మహేందర్, శీల పర్శరాములు, పడాల రమేష్, ముంజ సంపత్, లంక రవి, దాసం కమలాకర్, మైనార్టీ నాయకులు ఎండి. సలీం, ఎండి. ఫయాజ్, ఎండి. మీరజ్, ఎంఎ. నవీద్, ఎండి. అజార్, షేక్ దావూద్, సయ్యద్ అప్సర్, ఎండి. జమీల్ ఖాన్, ఎండి.బాబర్, ఎండి. ఆశ్రఫ్ అలీ, ఎండి. అతిక్ ఊర్ రెహ్మాన్, ఎండి. తోషిఫ్, ఎండి. షఫీ, ఎండి. ఆషిఫ్ హుస్సేన్, ఎండి.ఓవైస్, ఎండి. షోయబ్ అలీ, ఎండి.మోయిజ్, ఎండి. యూనుస్, తదితరులు పాల్గొన్నారు.

# స్పందన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



వేములవాడ, అక్టోబర్ 29, (మనం న్యూస్): వేములవాడ పట్టణంలోని స్పందన హాస్పిటల్ పిల్లల ప్రసూతి డాక్టర్. శివకుమార్, డాక్టర్. తెజేశ్వరి డిఎన్ బి వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ చైతన్య స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# సింగరేణి కార్మికుల జీవితాల్లో కెసిఆర్ వెలుగులు నింపారు

● రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలి

● అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ భాను ప్రసాద్ రావు



మంచిర్యాల, అక్టోబర్ 29, (మనం న్యూస్): సింగరేణి కార్మికుల్లో వెలుగును నింపిన మహా నేత ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఎమ్మెల్సీ, మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ భాను ప్రసాద్ రావు అన్నారు. మంచిర్యాల నియోజకవర్గం లో మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ను తిరిగి గెలిపించాలన్నారు. ఆదివారం సిసిసి నస్పూర్ కేంద్రంలోని తెలంగాణ భవన్ లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శ్రీరాంపూర్ పరిధిలోని సింగరేణి కార్మికులు, రిటైర్డ్ కార్మికులతో బిఆర్ఎస్, టీబీజీకేఎస్‌ల ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన భాను ప్రసాద్ రావు మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేతలు మాట్లాడుతూ ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తూ దేశానికి వెలుగులు నింపుతున్నది సింగరేణి కార్మికులే అన్నారు. సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్నును రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినా స్పందించడం లేదన్నారు. బొగ్గు బ్లాకులను పై వేటీకరణ చేసి కార్మికులను రోడ్డు పాలు చేసిందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సింగరేణి కార్మికుల పాత్ర మరువరానిదని, ఆ సమయంలో దేశం మొత్తం మనవైపే చూసిందని ఆ ఘనత సింగరేణి కార్మికులదేనన్నారు. ఈ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తే ఏమి చేయలేదని చౌకబారు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్‌ను విమర్శించారు. పొరబాటున ఇతరులను గెలిపిస్తే అభివృద్ధి కుంటూ పడి వెనక్కి వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి . టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేంగర్ల మల్లయ్య, శ్రీరాంపూర్ ఏరియ వైస్ ప్రెసిడెంట్ కే. సురేందర్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, పానుగంటి సత్తయ్య, సుబ్బయ్య, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, టిబిజికేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బషీర్ చేరికతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్

● వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు



వెల్గటూర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): ఉమ్మడి మండల వ్యాప్తంగా రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి.ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు, రాష్ట్ర బీసీ మైనార్టీ అధ్యక్షులు,ఎండపల్లి ఎంపీటీసీ ఎండీ బషీర్ ఆదివారం హైదరాబాదులో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో మండల బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పార్టీలో చేరగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ సొంతగూటికి రావడం సంతోషంగా ఉందని రాబోయే ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలుపుకు కృషి చేస్తామని,ఉమ్మడి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని భారీ సభ ఏర్పాటు చేస్తామని పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సమన్వయంతో పని చేస్తామని తెలిపారు.

**బషీర్ చేరికతో రెట్టింపు ఉత్సాహం**

రాష్ట్ర బీజేపీ నాయకులుగా మాజీ ఎంపీ వివేక్‌కు నమ్మిన బంటుగా గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులుగా, మాజీ ఎంపీపీగా బషీర్ కు ఉమ్మడి మండల వ్యాప్తంగా బలమైన అనుచర గణం ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరికతో బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి రాజేశం, నస్పూరి మల్లేష్ వెలిచాల సతీష్, దేవి రవీందర్ తోడేటి బాల్ లింగు, మంతెన నర్సయ్య, దేవి అనిల్, మంతెన మహేష్, అమ్ముల నరేష్, దొనకొండ శంకర్, కోల లచ్చయ్య, ఎల్కటూరి సతీష్ రంగు వెంకటేష్ రంగు ప్రశాంత్ విద్యాసాగర్, మ్యాకల సంతోష్ యాదవ్, తనుగుల సత్యనారాయణ గౌడ్, దుంపేట చంద్రయ్య మాచర్ల తిరుపతి తదితరులు పార్టీలో చేరారు.

# ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ అసెంబ్లీ మెనిఫెస్టో విడుదల



కరీంనగర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉత్తర తెలంగాణ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజి రెడ్డిలు ఆదివారం పార్టీ మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా బండ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజి రెడ్డి కరీంనగర్ నియోజకవర్గ మేనిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. ఇది ఈ నియోజకవర్గానికే పరిమితమైన మేనిఫెస్టో మాత్రమేనని రాష్ట్ర వ్యాప్త మేనిఫెస్టో కూడా అతి త్వరలో ప్రజల ముందుంచుతామన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు సింహం గుర్తుకు ఓటు వేసి జోజిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ఆయన ముందుకు తీసుకు వెళుతున్నారని సురేందర్‌రెడ్డి చెప్పారు. గత నెల రోజులుగా ప్రచారంలో దూసుకెళ్తున్నారని, ప్రజా సమస్యలపై పోరాడే తత్వమున్న జోజిరెడ్డికి ప్రజలంతా అండగా నిలిచి ఘన విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. తనదని పేర్కొన్నారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రజల వెంటే ఉన్నారన్నారని, స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిక్సాన, అవినీతి లేని, పారదర్శక పాలన అందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా బండ సురేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్‌లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ సెంట్రల్ కమిటీ సభ్యులు తేజ్ దీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా నాయకులు కురువెళ్లి శంకర్, చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# 22, 37 వార్డుల్లో ఇంటింటి ప్రచారం

● ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి అక్టోబర్ 29, (మనం న్యూస్) : జగిత్యాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకుపోయానని, గుంతలు, కయ్యలతో ప్రమాదకరంగా మరిన్ని బైపాస్ రోడ్డును బాగు చేసినం, కృష్ణానగర్, అరవింద్ నగర్లలో కొత్త పైపు లేన్ల నిర్మించి తాగు నీటి సమస్యలు తొలగించామని, మరొక్క సారి అవకాశమిస్తే అన్ని రంగాల్లో జగిత్యాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 22, 37 వార్డుల్లో ఆదివారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు వార్డుల పరిధిలో బిఆరెస్ ప్ర భుత్వ సహకారంతో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయమంటే ఎట్లుంటదో అనే పరిస్తితి గతంలో ఉండేదని, కానీ నేడు వార్డులో 22 మందికి సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. 260 మందికి వివిధ రకాల పింఛన్లు అందిస్తున్నాము, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన డబుల్ బెడ్ రూమ్ స్కీంలో 53 మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామన్నారు. రాని వారికి సైతం ఇండ్లు ఇస్తామన్నారు. నిరుపేదలైన వైశ్యులకు కూడా కల్యాణ లక్ష్మి పథకాన్ని వర్తింపచేశామన్నాడు. బిసి, ఎస్సి, మైనారిటీ ల మాదిరిగానే త్వరలో అగ్రవర్ణ పేదలకు సైతం రాష్ట్రంలో 119 గురుకులాలను ప్రారంభిస్తామన్నారు. వార్డుకు చెందిన వారు సేవ గుణం, ఆధ్యాత్మిక చింతన కలవారని అందుకే వార్డు పరిధిలో రూ. 1.20 కోట్లతో ఆలయాలు, కుల సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. రైతు బీమా మాదిరిగానే పేదలకు సీఎం బీమా పేరుతో రూ. 5 లక్షల బీమాను అందిస్తామన్నారు. మోతె చెరువు కట్ట వద్ద మోరి కట్టి బతుకమ్మ నిమజ్జనానికి తంతెలు కట్టించామన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా కోర్టు, పోక్సో కోర్టులను ఏర్పాటు చేశామన్నారు. తాతల కాలం నాడు కట్టించిన ఇండ్ల గురించి కొందరు గొప్పలు చెప్పుకుంటారు, కొత్తవి కట్టించినవి ఒక్క ఇల్లు లేదని, కానీ కేసీఆర్ కాలని లో 4520 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి పంపినే చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, జితేందర్, మహేందర్, అడెపు సత్యం, అజీజ్, సుభాష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి బిడ్డగా అందరి ఆశీస్సులతో రాజకీయాల్లోకి వస్తా

● సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్



ఇల్లందకుంట, అక్టోబర్ 29, (మనం న్యూస్) : సామాజిక కార్యకర్త సబ్బని వెంకట్ ఆదివారం ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకున్నారు. హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన సబ్బని వెంకటేష్ ఉద్యోగరీత్యా హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తూ పుట్టిన ఊరుకు సేవ చేయాలని లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు సాగిస్తున్నారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండలానికి చెందిన పలువురు మిత్రులు పద్మశాలి కులస్తులు కలిసి ముచ్చటించి ఆయనకు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ రాజకీయాల్లోకి రావాలని కోరారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తనకు సామాజిక సేవ చేయడం అంటేనే ఇష్టమని ఉద్యోగం చేస్తూనే తన వంతు బాధ్యతగా పేద కుటుంబాల్లోని విద్యార్థులకు ఉన్నత చదువులకు అవసరమైన చేయూతను అందిస్తున్నట్లు చెప్పారు. ఉన్నఊరుని, కన్నావారిని మరిచి పోవద్దనే ఉద్దేశ్యంతో సామాజిక సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ ఎంతోమంది పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న సబ్బని వెంకట్ నియోజకవర్గం పరిధిలోని తన మిత్రులు తన సామాజిక వర్గానికి చెందిన కులస్తులు తనను రాజకీయాల్లోకి రావాలని ఒత్తిడి తెస్తున్నారని వారి నిర్ణయం మేరకు వారం రోజుల్లోగా ఏ రాజకీయ పార్టీలోకి అయినా వెళ్ళేదైనా స్వతంత్రంగా పోటీ చేసే విషయమైనా తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తుల సంఘం నాయకులు సంఘం సత్యనారాయణ, చిలుకమారి శ్రీనివాస్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, బండి కోటేశ్వర్, ముషం కాశినాదం, బండి రామనాథం, కొక్కుల వెంకట నారాయణ, కోడూరు తిరుపతి, చేరాల వైకుంఠం, కొక్కుల దేవేందర్, లక్ష్మిపతి, మధు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని సీజ్ చేసిన పోలీసులు



మల్లాపూర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): మండలంలోని ఓబులాపూర్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని ఆదివారం సీజ్ చేసినట్టు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని విక్రయిస్తున్నారని తెలిసిన పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించగా, ఒక వ్యక్తి వద్ద నుండి 52 లీటర్లు, మరో వ్యక్తి వద్ద నుండి 19 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# నగదు సీజ్ చేసిన పోలీసులు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29, (మనం న్యూస్) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గండి హనుమాన్ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం వాహనాలను తనిఖీ చేస్తుండగా షిఫ్ట్ కార్ లో తీసుకువెళ్తున్న 58 వేల 500 రూపాయలు పట్టుబడినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఉమా సాగర్ తెలిపారు. వాటికి సంబంధించిన ఎలాంటి ధృవపత్రాలు చూపకపోవడంతో సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు.

# బిజెపి ఇంటింటా ప్రచారం



మానకొండూర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మియాపురం లక్ష్మణ చారి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశ వ్యాప్తంగా అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి ఘన విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి బూత్ ఉపాధ్యక్షులు దుర్మట్ల వీరస్వామి, మండల యువమోర్చా నాయకులు పొన్నాల మహేష్, పొన్నాల కుమార్, అనవేని కనకయ్య, యూత్ నాయకులు తాటిలింక సతీష్, సిద్దు, పిట్టల కనకయ్య, గోని రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశమివ్వండి.. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేస్తా

● నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరుస్తా

● స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ



గోదావరిఖని, అక్టోబర్ 29, (మనం న్యూస్): తనను గెలిపిస్తే రామగుండం ఎరువుల కర్మాగారంలో జరిగిన అవినీతి, అక్రమాలకు బలైన బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తానని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు. ఆదివారం రామగుండం నియోజకవర్గంలోని లక్ష్మిపురం, వీర్లపల్లిలో బస్తిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని, గతంలో లక్ష్మిపూరం, వీర్లపల్లి ప్రజలు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసినపుడు ఎంతో నమ్మకంతో తనను గెలిపించారన్నారు. తిరిగి రామగుండం ప్రజలు నన్ను గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ధరణితో మాకు చాలా ఇబ్బంది ఏర్పడిందని, అక్కడ ప్రజలు తన దృష్టికి తీసుకురాగా, తాను గెలిచాక ధరణికి సంబంధించి అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమరపు లావణ్య అరుణ్ కుమార్, రాజమణి, కుసుమ, బిక్షపతి, వెంకటస్వామి పిడుగు కృష్ణ, ప్రవీణ్, వీరన్న, చంద్రశేఖర్, అశోక్, కిషోర్, రాయాలింగు, సునీల్, సూరి పాల్గొన్నారు.

# మైనార్టీల అస్తిత్వం హక్కుల కోసం ఏకమవుదాం

- మతోన్మాద శక్తులకు ఓటుతో బుద్ధి చెబుదాం
- ముస్లీం డిక్లరేషన్ జెఏసి కో-కన్వీనర్ యూసఫ్ బాబా



మందమర్రి, అక్టోబర్ 29, (మనం న్యూస్): మతోన్మాద శక్తులకు ఓటు ద్వారానే బుద్ధి చెబుదామని మైనార్టీల అస్తిత్వం కోసం ముస్లింలంతా మేల్కోవాలని రాష్ట్రంలో 13 శాతమున్న ముస్లింలకు జనాభా తమాషాన సామాజిక ఆర్థిక రాజకీయ ఫలాలు అందాలని తెలంగాణ రాష్ట్ర ముస్లిం డిక్లరేషన్ జేఏసీ కో కన్వీనర్, కవి, రచయిత ఎస్.కె. యుసఫ్ బాబా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మంజునాథ గార్డెన్ లో మందమర్రి నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసిన ముస్లిం డిక్లరేషన్ 17వ సభకు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ముస్లిం కమ్యూనిటి పెద్ద సమూహం అని దాదాపు 13శాతం ఓట్లు కలిగి ఉందని, ప్రతి నియోజకవర్గంలో గణనీయమైన ఓట్లు కలిగి ఉండటమే కాకుండా రాష్ట్రంలో దాదాపు 40, నియోకవర్గాలలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే నిర్ణాయకశక్తిగా ఉందన్నారు. అయినప్పటికీ ముస్లింలను ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు లాగానే చూస్తు అన్యాయం చేస్తువస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లింలకు జనాభా ప్రాతిపదికన సరియైన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ప్రధాన రాజకీయ పార్టీలు ఉమ్మడి జిల్లాకు ఒక ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని, అలాగే వెనుకబడిన ముస్లింలకు ప్రభుత్వ విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ల పెంపుకు కట్టుబడి ఉండాలని, రాష్ట్ర వార్షిక బడ్జెట్లో మైనారిటీల సంక్షేమం కోసం ప్రతి ఏటా పదివేల కోట్లు కేటాయించాలని ఈ నిధులను గ్రీన్ ఛానల్ లో పెట్టి పూర్తిగా ఖర్చు అయ్యేలా చూడాలని, వ క్ఫ్ బోర్డ్ కు కమిషనరేట్ ఏర్పాటు చేసి జ్యుడిషియల్ పవర్ కల్పించాలి రాష్ట్రంలోని 33 జిల్లాలకు వక్ఫ్ ఇన్స్పెక్టర్లను నియమించాలని, మైనారిటీ గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని, రాష్ట్ర రెండవ అధికార భాష అయిన ఉర్దూకు తగిన ప్రోత్సాహం అందించాలని, ప్రతి పేద ముస్లిం కుటుంబానికి ఉపాధి కొరకు 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని, నామినేటెడ్ పదవులలో ముస్లింలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలని, మైనార్టీ శాఖలో వివిధ డిపార్ట్మెంట్లలో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ముఖ్యంగా మెహతార్ కమ్యూనిటీని ఎస్సీ కేటగిరీలో చేర్చాలని, వెనుకబడ్డ ముస్లిం తరగతుల కు ప్రత్యేక సమస్యల మీద అధ్యయనం జరిపి వాటి పరిష్కారం కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మతతత్వ పార్టీలకు, వారికి మద్దతు తెలుపుతున్న పార్టీలకు ఓటుతో బుద్ధి చెబుతామని మన ఓటు ద్వారానే మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 22 డిమాండ్లతో కూడిన ముస్లిం డిక్లరేషన్ బుక్ ఆవిష్కరించారు. ఈ సదస్సుకు అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందించి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు మత పెద్దలు, మందమర్రి కార్యనిర్వాహకులు ఎండి ఇబ్రహీం, అబ్దుల్ అజీజ్, ఎం.డి. ఇషాక్, ఎం.డి.షరీఫ్, ఎం.డి.జావిదాఖాన్, షేక్ అజీమొద్దీన్, ఎం.డి. జాఫర్, షేక్ మహ్మద్, ఎం.ఎ. రహీం,ఎం.డి. జాకీర్ మండలంలోని ముస్లిం మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత భగవద్గీత వితరణ కార్యక్రమం



బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్): బెల్లంపల్లి పట్టణంలో ఉచిత భగవద్గీత వితరణ కార్యక్రమంలో భాగంగా శ్రీబొడ్డు రామక్రిష్ణ పవిత్ర భగవద్గీత గ్రంథాలను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు రేవెళ్లి రాజలింగు, బిజెపి మహిళా మోర్చా నాయకులు ఉప్పులేటి ప్ర వంతి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు శ్రేష్ట ఆరెంజ్ హాస్పిటల్‌లో వైద్య సదుపాయం




మంచిర్యాల, అక్టోబర్ 29, (మనం న్యూస్): ఎల్.బి.నగర్‌లో ఉన్న శ్రేష్ట ఆరెంజ్ హాస్పిటల్ యాజమాన్యం సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్ ఎం ఎస్ మెడికల్ స్కీం ద్వారా అంతరాయం లేకుండావైద్యం అందిస్తోందని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆళవందార్ వేణు మాధవ్ ,సంయుక్త కార్యదర్శి ఎస్. నర్సింగ్ రావులు తెలిపారు. ఆదివారం హాస్పిటల్ యాజమాన్యంను కలసి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఇబ్బందులను వివరించామని వారు సానుకూలంగా స్పందించారన్నారు.

## తప్పిపోయిన వ్యక్తి ఆత్మహత్య



లక్షెట్టిపేట్, అక్టోబర్ 29, (మనం న్యూస్): ఇటీవల తప్పిపోయిన వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్సై లక్ష్మణ్ ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం. లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఈరు బీరయ్య (38) వ్యక్తి మానసిక పరిస్థితి బాగాలేదు. గత కొద్దిరోజులుగా తాను చనిపోతానని పేర్కొంటే, ఇంట్లోవాళ్ళు ఓదార్చారని, అదేక్రమంలో గత 6 రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లిపోయాడని తెలిపారు. మృతుని భార్య ఈరు పద్మ పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి, అతని కోసం గాలించగా కుటుంబసభ్యులకు చెల్లంపేట శివారులో మృతదేహం కనిపించిందన్నారు. మృతుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆసిఫాబాద్‌లో సినీ, టివి మీడియా సెంటర్

- నాగబాల సురేష్‌కుమార్

కొమురంభీం ఆసిఫాబాద్, అక్టోబర్ 29, (మనం న్యూస్): కుమురం భీం లాంటి వెనుకబడిన జిల్లా నుంచి కళాకారులను ప్రోత్సహించేందుకు ఆసిఫాబాద్‌లో సినీ ,టీవీ మీడియా కేంద్రాన్ని నెలకొల్పనున్నట్లు ప్రముఖ బుల్లితెర దర్శకనిర్మాత, నటుడు, సినీ రచయిత, తెలుగు టీవీ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల సురేష్ కుమార్ ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో నవజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆ. ద్వర్యంలో ఆదివారం నిర్వహించిన టీవీ, సినీ కళాకారుల వర్క్ షాప్ లో ఆయన మాట్లాడారు. యువ దర్శకుడు మానస్ తో కలిసి ఔత్సాహికులైన దర్శకులు, నటీనటులు, కళాకారులకు సినీ టీవీ రంగాలపై అవగాహన కల్పించారు. నైపుణ్యాలను ఎలా పెంచుకోవాలో వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహం ఉన్న కళాకారులు ఉన్నప్పటికీ వారికి సినీ, టీవీ రంగాల్లో ఎలా స్థిరపడాలో తెలియక కష్టనష్టాలకు గురవుతున్నారన్నారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో యూట్యూబ్ ఛానల్, డాక్యుమెంటరీ, షార్ట్ ఫిలింలు, వెబ్ సిరీస్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. స్థానిక కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రతిభ కనబరిచిన కళాకారులను సినీ టీవీ రంగాల్లో అవకాశం కల్పించేందుకు నవజ్యోతి సాంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీవీ,సినీ రంగాల్లో వివిధ కళాకారులుగా ఎదగడానికి ఉన్న అవకాశాలను వివరించారు. పట్టుదలతో సాధన చేస్తూ అవకాశాలు మిమ్మల్ని వెతుక్కుంటూ వచ్చేలా సిద్ధపడాలన్నారు. ఈ కార్యక్రమంలో నవజ్యోతి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు ధర్మపురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి సాయిని రాజశేఖర్, కార్యనిర్వాహక అధ్యక్షులు డి రామారావు, కోశాధికారి ముప్ప చంద్రశేఖర్, సంస్థ ప్రముఖులు గుర్రాల వెంకటేశ్వర్లు రాధాకృష్ణ చారి, నల్లగొండ రమేష్, ఢిల్లీ విజయ్ కుమార్, గౌరీ పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు కుమ్మర విశ్వేశ్వరరావు, కార్యనిర్వాహ అధ్యక్షుడు రాంప్రకాష్, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు గోపాలకృష్ణ, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలో యువ దర్శకులు నటీనటులు, కళాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన నాటికలు, నృత్య ప్రదర్శనలు అలరించాయి.

## అక్రమ మద్యం పట్టుకున్న పోలీసులు

బెల్లంపల్లి, అక్టోబర్ 29, (మనం న్యూస్): అక్రమంగా మద్యం తరలిస్తూ బెల్టు షాపు నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఎస్‌హెచ్ఓ బన్సీలాల్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పాత బస్టాండ్ ఏరియాలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా కన్నాలబస్తిలో బెల్టుషాప్ నిర్వహిస్తోన్న రాపెల్లి రాజేశం మద్యం తరలిస్తుండగా 2500 రూపాయల విలువగల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## బిజెపి కార్యాలయం ప్రారంభం



బోధన్, అక్టోబర్ 29, (మనం న్యూస్): సాలూర మండల కేంద్రంలో మండల బిజెపి కార్యాలయాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డిలు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, సాలూర మండల అధ్యక్షుడు ప్రవీణ్, ఎడపల్లి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, ప్రధాన కార్యదర్శులు నరసింహులు, సాయినాథ్, వాసు, వెంకటేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లో చేరికలు

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్

లక్షెట్టిపేట్, అక్టోబర్ 29, (మనం న్యూస్): కెసిఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసే బిఆర్ఎస్‌లో ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు చేరుతున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 13 వ వార్డు నుంచి పలువురు ఇతర పార్టీల నాయకులు బీ ఆర్ ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా విజిత్ మాట్లాడుతూ సిఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజలు ఎంతో సంతోషంగా వున్నారన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని వివరించారు. రైతు బంధు, రైతు భీమా, ఆసరా, ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మీ లాంటి పథకాలు దేశంలో ఎక్కడ లేవని కొనియాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అండగా ఉండి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ మాటలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుమారుగా 50 మంది నాయకులు, కార్యకర్తలు బీ ఆర్ ఎస్ లో చేరారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్,బీ ఆర్ ఎస్ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, కౌన్సిలర్లు సురేష్ నాయక్, మెట్టు కళ్యాణి రాజు, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు చాంద్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు గంగాధర్



ఆర్మూర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ సమక్షంలో బిజెపి అసెంబ్లీ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు కలికోట గంగాధర్ ఆదివారం బిజెపిలో చేరారు. ఎంపి క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో గంగాధర్‌కు పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో బిజెపి గెలుపుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి, ఆలూరు విజయభారతి, జివి.నరసింహారెడ్డి, జెస్సు అనిల్, పాలేపు రాజు, ఆకుల శ్రీను, మందుల బాలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీల పట్ల ప్రజల్లో సానుకూల స్పందన



బోధన్, అక్టోబర్ 29, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ పట్ల, పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు హామీల పట్ల ప్రజల్లో సానుకూల స్పందన ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఆదివారం సాలూర మండలంలోని మందర్న గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ స్కీంలపై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి గంగా శంకర్ బోధన్, సాలూర మండల పార్టీ అ. ధ్యక్షులు నాగేశ్వరరావు,రవి, నాయకులు తూము శరత్ రెడ్డి, ఆనంపల్లి ఎలయ్య మందర్నా, ఖాజాపూర్ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిగాల గణేష్ గుప్త సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన బెంగాలీ స్వర్ణకారులు



నిజామాబాద్, అక్టోబర్ 29, (మనం న్యూస్): దశాబ్దాలుగా నగరంలో స్థిరపడ్డ బెంగాలీ స్వర్ణకారులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త బిఆర్ఎస్ కార్యాలయంలో 200 మంది బెంగాలీ స్వర్ణకారులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, బాలాదాస్ బెంగాలీ, షరీఫ్ బెంగాలీ, బబ్ల్యూ సింగ్ బెంగాలీ, రాకేష్ బెంగాలీ, పసంగి బెంగాలీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చేతల, చేనేతల ప్రభుత్వం

- బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి



ఆర్మూర్, అక్టోబర్ 29, (మనం న్యూస్): తమది చేతల, చేనేతల ప్రభుత్వమని ఆర్మూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మండల పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పద్మశాలి సామాజిక వర్గం ఆత్మీయ సమ్మేళనంలో జీవన్ రెడ్డి మాట్లాడుతూ పద్మశాలీ సోదరులకు జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చేనేతల బతుకు చిత్రం మార్చడం కోసమే బతుకమ్మ చీరెల పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత చేనేతల జీవితాలకు వెలుగు వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో మరింత అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లి బిఆర్ఎస్‌కు అవకాశమివ్వాలని జీవన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## బిజెపి ఇంటింటా కార్యక్రమం



బోధన్, అక్టోబర్ 29, (మనం న్యూస్): బిజెపి నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 28వ వార్డులో ఇంటింటా బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొంటూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, ప్రధాన కార్యదర్శులు వాసు, అర్వింద్, సందీప్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించిన హిందూ సంఘాలు

మంచిర్యాల, అక్టోబర్ 29, (మనం న్యూస్ ): మంచిర్యాల పట్టణం వాల్మీకి నగర్‌లో వాల్మీకి సమాజ్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మపాల్ ఆర్ఎస్ఎస్ నగర సహకార్య వాహబాపూజీ, కర్ణ కంటి రవీందర్, రామగిరి శ్రీనివాస్, బత్తుల సందీప్ సింగ్, జై కిషన్, ఓం బీర్ సింగ్, భరత్, విశాల్, శుభం, రిషిపాల్ సింగ్ ఆకాష్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## సకల జనుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాల అమలు
- ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 29, (మనం న్యూస్): రాష్ట్రంలోని సకల జనుల సంక్షేమం, అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఎమ్మెల్సీ, జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. జగిత్యాల రూరల్ మండలం తారకరామానగర్‌లో ఆదివారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ఇంటింటా తిరుగుతు కాంగ్రెసుకు అండగా నిలిచి, తనను ఆశీర్వదించాలంటూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు నీరాజనం పట్టారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ టీఆర్ నగర్ తో తనకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. జగిత్యాల పట్టణానికి ఉపాధి కోసం వచ్చిన నిరుపేదలతోపాటు, జగిత్యాల పట్టణం, పరిసర గ్రామాల్లోని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించేందుకు స్థలం సేకరించి, ఇళ్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. నిరంతరం తాగునీరు అందించేందుకు బావులు తవ్వించి, ట్యాంకులు నిర్మించామని, అన్ని మతాల ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చి, తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మీడియం పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. తారకరామానగర్కు నిరంతరం విద్యుత్ సరఫరా చేసేందుకు 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. టీఆర్ నగర్లో' స్థలం ఉండి, ఇళ్లు లేని నిరుపేదలకు నాలుగునె లల్లో రూ. 5లక్షలు మంజూరు చేయించి, ఇల్లు నిర్మించే బా ధ్యత నాది అని ఎమ్మెల్సీ జీ వన్ రెడ్డి భరోసానిచ్చారు. టీ ఆర్ నగర్కు మూడువైపులా రోడ్డు వేశామని గుర్తు



చేశారు. టీఆర్ నగర్ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.. మౌలిక వసతులు కల్పి స్తామని హామీ ఇచ్చారు. ఇంటింటా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని, వయసుతో నిమిత్తం లేకుండ వివాహమైన ప్రతి ఆడ బిడ్డకు నెలా నెలా 2వేల500 రూపాయలు అందిస్తామని, ఆడపిల్ల వివాహం సందర్భంగా లక్ష రూపాయలతోపాటు నవ వధువుకు తులం బంగారం కానుకగా అందించనున్నట్లు తెలిపారు. బీడీ కార్మికులకు 2014కు ముం దు పీఎఫ్ ఉన్న వారికి మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని, తెలంగాణ వచ్చి న తర్వాత పీఎఫ్ ఉన్న వారికి ఎవరికి పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. కాం గ్రెస్ అధికారంలోకి రాగానే ఎలాంటి ఆంక్షలు లేకుండా బీడీ కార్మి కులకు పెన్షన్ అందిస్తుందని భరోసానిచ్చారు. కేవలం హామీలకే పరిమి తమయ్యే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పదేళ్లుగా చూశామని వారి పాలనలో సామాన్య, నిరుపేద కుటుంబాల ప్రజలకు ఒరిగిందేమీ లేదని జీవన్‌రెడ్డి విమర్శించారు. సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒ క్కరూ కాంగ్రెస్ పక్షాన నిలిచి చేతి గుర్తుపై ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మిర్యాలగూడ, వైరా సీట్లిస్తేనే పొత్తు

- లేకుంటే ఒంటరిగానే పోటీ
- రెండు రోజుల్లో పొత్తులు తేల్చాలి
- ఇంకా ఎన్నోమెట్లు దిగే పరిస్థితి లేదు
- రాజకీయ విధానాన్ని కాపాడుకునేలా తమ నిర్ణయం
- కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని అల్టీమేటం




ఖమ్మం, అక్టోబర్ 29, (మనం బ్యూరో): కాంగ్రెస్ చెప్పినట్లుగానే మిర్యాలగూడతో పాటు వైరా అసెంబ్లీ సీట్లను సీపీఐ (ఎం)కు కేటాయించకపోతే లౌకిక శక్తులను కలుపుకొని విడిగా పోటీ చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రెండురోజుల్లో ఏ నిర్ణయమైంది తెలపకపోతే తమ పార్టీ అధినాయకత్వం ఓ నిర్ణయం తీసుకుంటుందని, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక వెనక్కు వచ్చేది ఉండదని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. లౌకికశక్తుల ఐక్యత కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్రావు ఠాక్రే ప్రతిపాదన పెట్టారని, ఆ ప్రకారం తాము ముందుకు వెళ్తుంటే కాంగ్రెస్ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇప్పటికీ పది సార్లు ఎన్నికలు జరిగితే దానిలో 8 సార్లు భద్రాచలం స్థానాన్ని సీపీఐ (ఎం) దక్కించుకుందన్నారు. అయినప్పటికీ తాము ఆ స్థానాన్ని త్యాగం చేస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడెం, భద్రాచలం, పాలేరు, మధిర, ఇబ్రహీంపట్నం స్థానాలను తమ పార్టీ కోరిందన్నారు. ఈ స్థానాలు కాంగ్రెస్తో పొత్తు కోసమో. లేక ఇతర పార్టీలతో పొత్తుకోసమో ఎంపిక చేసినవి కాదు..తమకున్న బలం దృష్ట్యా వీటిని ఎంచుకున్నామన్నారు. కాంగ్రెస్ నాయకత్వం మొదటి నుంచి ఒక మాట స్పష్టం చేస్తూ వచ్చిందన్నారు. భద్రాచలం తమ సిట్టింగ్ స్థానం అందరూ అమ్ముడుపోయినా సరే అక్కడి ఎమ్మెల్యే మాత్రం నిబద్ధతతో పార్టీకి కట్టుబడి ఉన్నారని చెప్పుకొచ్చిందన్నారు. ఆయన సీటు మార్చడం తప్పుడు సంకేతాలిస్తుందని కాంగ్రెస్ చెప్పిందని, ఒకటి, రెండుసార్లు పట్టుబట్టినా వారు చెప్పిన దాన్ని గౌరవించామన్నారు. అప్పటికీ ఉదాహరణ చెప్పామని త్రిపురలో కాంగ్రెస్ అధ్యక్షుడు తమ పార్టీ సిట్టింగ్ సీటును కోరితే ఇచ్చిన ఉదంతాన్ని కూడా ప్రస్తావించామన్నారు. అయినా సరే వారు పట్టుబట్టారు. దీంతో భద్రాచలం స్థానాన్ని వదిలేశామన్నారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఒక్కస్థానమైనా ఇవ్వాల్సిందిగా కోరుతూ పాలేరు సీటు అడిగామన్నారు. ఒక దశలో వారు ఇచ్చేందుకు సముఖత వ్యక్తం చేసినా. ఆ తర్వాత మీడియాలో లీక్లు ఇచ్చారు. ఈ వార్తలు కాంగ్రెస్ పార్టీ లీకుచేసిందా...! లేక పత్రికలు ఊహించి రాశాయా? తెలియదుగానీ తమ్మినేని వీరభద్రం పట్టుదలతోనే చర్చలు ఆలస్యమవుతున్నాయి. అని ఓ పత్రికలో వార్తలు సైతం వచ్చాయన్నారు. తాజాగా మరో పత్రిక మిర్యాలగూడెం, వైరా రెండుస్థానాలు ఇస్తామంటే వైరాను కాదని పాలేరు కోసమే సీపీఐ(ఎం) పట్టుబడుతుందని మరో పత్రిక రాసిందని తెలిపారు. ఇవేవీ వాస్తవాలు కాదన్నారు. 27వ తేదీ ఉదయం పాలేరు సీటు ఇవ్వడం కుదరదని చెప్పి...కాంగ్రెస్ క్యాండిడేట్గా పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రకటించిందన్నారు. అదేరోజు సాయంత్రం తమ పార్టీ కార్యదర్శివర్గ సమావేశం జరిగిందని తెలిపారు. దానిలో వైరా సీటును అంగీకరిద్దామనే నిర్ణయం జరిగిందని చెప్పారు. ఆ ప్రకారం మిర్యాలగూడెం, వైరా సీట్లను తీసుకోవడానికి సిద్ధమయ్యాయమన్నారు. దీనికంటే ముందు ఏఐసీసీ నాయకులు ఒకరు వైరా స్థానం నుంచి ఓ ఇండిపెండెంట్ పోటీ చేస్తారని, కానీ నచ్చజెప్పుతామని ప్రతిపాదన తీసుకొచ్చారన్నారు. 27వ తేదీ రాత్రి ఆ ప్రముఖ నాయకుడు, మాజీ మంత్రికి ఫోన్ చేసి వైరాకు అంగీకారం తెలిపామన్నారు. రేవంత్రెడ్డి, భట్టితో మాట్లాడిస్తామని ఆ నాయకుడు చెప్పారే కానీ ఆ తర్వాత ఏ ఒక్క నాయకుడు తనతో మాట్లాడలేదన్నారు. అయినప్పటికీ ఆదివారం ఉదయం తానే సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్కకు ఫోన్ చేసి వైరా తీసుకోవడానికి సిద్ధమని చెప్పానన్నారు. దానికి ఆయన స్పందిస్తూ మిర్యాలగూడతో పాటు ఇంకో సీటు ఎక్కడ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని సమాధానం చెప్పారన్నారు. దీనిపై వైరా ఇస్తామని అన్నారు కదా..! అంటే తాము ఎప్పుడూ అనలేదని ప్రతిసమాధానం చెప్పినట్లుగా తెలిపారు. దీనిపై తాము సీపీఐ(ఎం) ఇచ్చే సీట్ల విషయం చెప్పండని ప్రశ్నించామన్నారు. దానికి వారు మిర్యాలగూడెంతో పాటు హైదరాబాద్ సిటీలో ఓ సీటు ఇస్తామని చెప్పినట్లుగా తెలిపారు. తామెప్పుడూ హైదరాబాద్లో సీటు అడగలేదు కదా! అని ప్రశ్నించామన్నారు. దీనిబట్టి సీపీఐ(ఎం)తో పొత్తు పట్ల కాంగ్రెస్కు సీరియస్నెస్ లేదని అర్థమవుతోందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవాలన్నారు. ఈ రాష్ట్రంలో బీజేపీ గానీ, బీజేపీ అనుకూల శక్తులేవీ గెలవొద్దని తాము ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ఆ ప్రాధాన్యతను గుర్తించి మిర్యాలగూడతో పాటు వైరా స్థానాన్ని ఇస్తే కాంగ్రెస్తో పొత్తుకు తాము సిద్ధమన్నారు. లేదంటే ఇంకా ఎన్నిమెట్లో దిగటం కుదరదన్నారు. భద్రాచలం నుంచి పాలేరు, అక్కడి నుంచి వైరా అన్నారు. ఇప్పుడు వైరా కూడా కాదంటే పొత్తు సాధ్యం కాదన్నారు. మరోవైపు మిర్యాలగూడ ఒప్పుకున్నా కాంగ్రెస్ అభ్యర్థిగా భావిస్తున్న ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారని తెలిపారు. అది చూసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తమ పార్టీ జిల్లా నాయకత్వానికి ఫోన్ చేసి వైరాలో తాము కూడా స్వతంత్ర అభ్యర్థిని పెడతామని చెప్పుతున్నట్లు పేర్కొన్నారు. అస్సలు నాయకులు సీట్లు ఇవ్వకుండా పక్కదారి పట్టించే యత్నం. ఆ నియోజకవర్గ స్థానిక నాయకులేమో మా నాయకులు సీట్లు ఇచ్చినా మీకు మేము ఎసరు పెడతామనే రీతిలో వ్యహరిస్తున్నారన్నారు. మిర్యాలగూడెం, పాలేరు రెండు ఇవ్వడం అవసరం. ఈ రెండింటిలో పోటీ లేకుండా ఐక్యంగా గెలిపించాల్సిన అవసరం కూడా కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు. కొందరు మీరైతే గెలవలేరని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ఓట్లేస్తే తామెందుకు గెలవమని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) లేకుండా ఆ స్థానాల్లో కాంగ్రెస్ ఎలా గెలుస్తుందన్నారు. ఈ జిల్లాలో కాంగ్రెస్, సీపీఐ(ఎం)కలిస్తే ఏంటో చూపించాలంటే ఆ పార్టీ నాయకత్వం ఇప్పటికైనా పునరాలోచించాలని కోరారు. ఆ రకంగా జరగని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విడిగా పోటీ చేయడం మినహా మరో మార్గం లేదన్నారు. ఇవేవీ లేకుండా తమ వెంట రమ్మంటే తాము రాజకీయాల కోసం, రాజకీయ విధానం కోసం ఉన్నామన్నారు. తమ ఆర్గనైజేషన్ను కాపాడుకునే బాధ్యత తమపై ఉందన్నారు. రాజకీయ విధానం, ఆర్గనైజేషన్ను కాపాడుకునే లక్ష్యంతో తప్పకుండా తాము ఆలోచన చేస్తామన్నారు. రేపటి వరకు చూసి, ఎల్లుండి రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం హైదరాబాద్లో ఉంటుందన్నారు. ఆ మరుసటి రోజే రాష్ట్ర కమిటీ మీటింగ్ ఉంటుందని, దీనికి పొలిట్బ్యూరో సభ్యులు హాజరవుతారని తెలిపారు. ఈ లోపు ఏ సీట్లు అనేది కాంగ్రెస్ స్పష్టం చేయకపోతే ఆ సమావేశాల్లో ఓ నిర్ణయానికి వస్తామన్నారు. ఒక్కసారి నిర్ణయానికి వచ్చాక సీపీఐ(ఎం) వెనక్కు తగ్గేది ఉండదని తమ్మినేని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, ఎం.సాయిబాబు,ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, అన్నవరపు కనకయ్య, రాష్ట్ర నాయకులు బత్తుల హైమావతి పాల్గొన్నారు.

## గెలిపించండి ...! మీ సంక్షేమం కోసం కాపు కాస్తాం...!!!

- మున్నూరు కాపు ఆత్మీయ సమావేశంలో తుమ్మల, పొంగులేటి



ఖమ్మం, అక్టోబర్ 29, (మనం బ్యూరో): మున్నూరు కాపు సంక్షేమానికి కట్టుబడి ఉండే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికిపది స్థానాలను గెలిపించుకొని తద్వారా సంక్షేమ భవన నిర్మాణానికి కృషి చేస్తామని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమావేశానికి వారిద్దరూ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుటుంబ సభ్యులనుద్దేశించి తుమ్మల, పొంగులేటి మాట్లాడారు. రాష్ట్ర రాజకీయాల్లో మున్నూరు కాపుల పాత్ర ఆది నుండీ కీలకమని పేర్కొన్నారు. స్థానికంగా ఉండే ఒక ప్రజాప్రతినిధి మున్నూరు కాపు వర్గానికి చెందిన ఒక ముఖ్యనేతను పలుమార్లు ఇబ్బందులకు గురిచేసి పైశాచిక ఆనందం పొందారని, ప్రస్తుత తరుణంలో పెత్తందారీ వ్యవస్థకు ఆజ్యం పోస్తున్న సదరు ప్రజాప్రతినిధికి తగిన బుద్ధి చెప్పే అవకాశాన్ని కాపు సోదరులు వినియోగించుకోవాలని కోరారు. అత్యంత ప్రాభల్యం కలిగిన మున్నూరు కాపులు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పది నియోజకవర్గాల అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చాక మేలును మర్చిపోమని, తప్పకుండా కాపుల రుణం తీర్చుకుంటామన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి, తుమ్మల సమక్షంలో మున్నూరు కాపు నాయకుడు రాపర్తి రంగారావు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, యడవల్లి కృష్ణ, శెట్టి రంగారావు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు జావెద్, బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని బేబి స్వర్ణ కుమారితో పాటు మున్నూరు కాపు వర్గానికి చెందిన నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు, కొత్త సీతారాములు, పసుపులేటి దేవేందర్, సముద్రాల శ్రీనివాసరావు, గంగిశెట్టి శ్రీను, తాళ్లూరి హనుమంతరావు, సంపటం నరసింహారావు, కల్లూరి సోమనాథం, పగడాల మంజుల, ప్రసన్న, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాషాయ జెండా ఎగరవేస్తాం

- నరేంద్ర మోడీకి బహుమతిగా అందిస్తాం
- తెలంగాణలో బీసీ నాయకుని ముఖ్యమంత్రి చేసుకుంటాం
- బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ శీలం పాపారావు



ఖమ్మం, అక్టోబర్ 29, (మనం బ్యూరో): తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేసి మోడీకి కానుకగా అందిస్తామని బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ శీలం పాపారావు పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో ఉన్న మినర్వా గ్రాండ్ హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సామాజిక న్యాయం బిజెపితోనే సాధ్యం అని,తెలంగాణాలో బిజెపిని గెలిపిస్తే బీసీ సామాజిక వర్గాలకు చెందిన నాయకుడిని ముఖ్యమంత్రిని చేస్తామని హామి ఇచ్చిన మోడీ అమిత్ షాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో అధిక సీట్లు బీసీ సామాజిక వర్గాలకు కేటాయించడం పట్ల నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వ పరిపాలనలో బీసీలకు సముచిత స్థానం ఉన్నదని, ఇతర పార్టీలు బీసీలను ఓట్ బ్యాంకుగా వాడుకుని వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఖమ్మంలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే రావాల్సిన బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం ఎమ్మెల్యే అభ్యర్థుల సీట్ల ప్రకటించాలని డిమాండ్ చేశారు. డబ్బు, అధికార వ్యామోహంతో బీసీలను, ఎస్సీ, ఎస్టీ ఇతర సామాజిక వర్గాలను అణగ తొక్కుతున్నారని అన్నారు. అధిక శాతం ఉన్న బీసీలను వదిలేసి అతి తక్కువ శాతం ఉన్న ఒకటి రెండు సామాజిక వర్గాలకే అత్యధిక సీట్లు కేటాయించడం పట్ల ఉద్దేశం ఏంటి అని ప్రశ్నించారు. రాజకీయ దోపిడీకి బీసీలు గురవుతున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఒక ఉద్దేశం సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో కట్టుబడి ఉన్నదని. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు, రాజకీయ ఫలాలు మరియు ఏ ఇతర ఫలాలలను అనుభవించాలని ఉద్దేశంతో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. భారతీయ జనతా పార్టీలో బీసీలలో ఎవరినైనా అభ్యర్థిగా ప్రకటించిన అందరం ఒకే కుటుంబంగా కలిసికట్టుగా ఉండి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. కావున సామాజిక న్యాయం కోరే బీసీలు, ఎస్సీ, ఎస్టీ సబ్బండ వర్గాలు అందరూ అంతా కలిసికట్టుగా ఉండి ఒకే తాటి మీదికి రావాలని కోరారు. ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్వాల నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంగల సత్యనారాయణ, జిల్లా ప్రధనకార్యదర్శి రుద్ర ప్రదీప్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు మంద సరస్వతి, ఓబీసీ మోర్చా జిల్లా మహిళా అధ్యక్షురాలు దొడ్డ అరుణ, పార్టీ టూ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు, మండదపు సుబ్బారావు, పుల్లయ్య, మార్తి భద్ర ప్రసాద్, వీరు గౌడ్, సుధాకర్, ఎదుల భద్రం, అంకటి పాపారావు, ఊరుకొండ ఖాదర్, నరేష్, శ్యామ్, రిగాన్, జంగిలి రమణ, పసుమర్తి సతీష్, సుదర్శన్, శ్యామ్ రాథోడ్, శ్రీదేవి, సుగుణ, మృత్యుంజయ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



మధిర, అక్టోబర్ 29, (మనం న్యూస్ ): మధిర శ్రీరస్తు కల్యాణ మండపం నందు వాసిరెడ్డి శివాజీ మానవరాలి ఓనీల అలంకరణ వేడుక ఆదివారం నిర్వహించారు .ఈ వేడుకలో మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రంగశెట్టి కోటేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు రాఘవరావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# హామీలు నెరవేరుస్తేనే ఓట్లడుగుతా

- జనవరిలోనే ఆర్ సీసీ వాల్ నిర్మాణం
- ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్ కాలనీకి రోడ్లు, డ్రెయిన్లు
- కాంగ్రెస్ ను మించిన లౌకిక పార్టీ మరొకటి లేదు..
- నాల్గో తరగతి ఉద్యోగుల కాలనీ ఆత్మీయ సమ్మేళనం
- పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ క్రైస్తవ సోదరుల ప్రార్థన



ఖమ్మం రూరల్, అక్టోబర్ 29, (మనం న్యూస్): 'ఒక్కసారి ఎమ్మెల్యే అయితే చాలు అంతటితో ఆగిపోదాం అనుకునే మనస్తత్వం మీ శీనన్నది కాదు ఓట్లేసి గెలిపించిన ప్రజలను అట్టిపెట్టుకొని ఇచ్చిన హామీలను నెరవేర్చాకే మళ్లీ మీ మధ్యకు వస్తాను ' అని కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గం అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటిచ్చారు. ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి సమీపంలోని ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. 20 ఏళ్ల క్రితం ఏర్పడిన నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలో మౌలిక సదుపాయాలు కూడా లేవని, స్థానిక ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు పొంగులేటి దృష్టికి తీసుకువచ్చారు. మొన్నటి మున్నేరు వరద ముంపుతో తాము పడిన ఇబ్బందులను ఏకరువు పెట్టారు. దీనిపై స్పందించిన పొంగులేటి 'రాబోయేది ఇందిరమ్మ రాజ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం మీ అందరి ఆశీర్వాదంతో నేను పాలేరు ఎమ్మెల్యేగా ఎన్నికవుతా డిసెంబర్లోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది. ఆ వెంటనే జనవరిలోనే ఆర్ సీసీ వాల్ నిర్మాణం చేపడుతాం. ఖమ్మం శివారులో గత ప్రభుత్వం నిర్మించిన చెక్ డ్యాం కారణంగానే మున్నేరు ముంపు తీవ్రత అధికంగా ఉంది. ఖమ్మం శివారు వరకు మున్నేరుపై ఎక్కడ చెక్ డాములు లేకుండా. బ్యాక్ వాటర్ పోటెత్తకుండా ఆర్సీసీ వాల్ నిర్మాణం చేపడతామని' అన్నారు. ఖమ్మం నగరానికి ఆనుకొని ఉన్నా కనీస వసతులకు కూడా నోచుకోకుండా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల కాల నీలో తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన వెంటనే సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల ఏర్పాటు, తదితర సౌకర్యాలు మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. ఈ ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యి ఆగిపోవాలని తాను అనుకోవడం లేదని, ప్రజా సేవ చేసుకునే వయసు తనకెంతో ఉందని అందుకే మరో మారు మిమ్మల్ని ఓటు అడగాల్సి వస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చాకేనన్నారు. ' సర్వకుల, మత సమ్మిళితంగా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ వాసులకు నా విజ్ఞప్తి ఒక్కటే బీఆర్ఎస్ కు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లే కాం గ్రెస్ ను మించిన లౌకిక పార్టీ మరొకటి లేదనే విషయాన్ని గుర్తెరిగి ఓటే యాల్సిందిగా 'విజ్ఞప్తి చేశారు. స్థానిక పాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని, రాష్ట్రంలో కాంగ్రెస్ మెజార్టీ స్థానాలు సాధించాలని కాంక్షిస్తూ ప్రార్థన చేశారు. ఈ సమ్మేళనం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి తదితరులు మాట్లాడారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీ వాసులంతా పొంగులేటి కి మద్దతు తెలియజేశారు.

# అవకాశవాద, మతోన్మాద శక్తులను ఓడించండి



ఖమ్మం రూరల్, అక్టోబర్ 29, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో అవకాశవాద బీఆర్ఎస్ ను మతోన్మాద బిజెపి ఎంఐఎం ను చిత్తుచిత్తుగా ఓడించి లౌకికవాద ప్రజాస్వామి శక్తులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఖమ్మం రూరల్ మండల ఇంచార్జ్ వూరడి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలో ని ఆరెంపుల జోన్ సమావేశం ఆరెంపుల గ్రామంలో పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు ఇంటిదగ్గర దండ్యాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం రోజు జరిగింది. ఈ సమావేశంలో వూరడి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అలంమిస్తుందని సెప్టెంబర్ నెల వరకు బిజెపిని విమర్శిస్తూ తన బిడ్డను కాపాడటం కోసం బిజెపికి బీటింగా మారారని విమర్శించారు. మతోన్మాద రాజకీయాలు చేస్తున్న ఎంఐఎం టిఆర్ఎస్‌కు బి టీముగా మారిందని ఇట్లాంటి అవకాశవాద రాజకీయాలు చేసే వారిని ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. జోన్ కన్వీనర్ పెరుమాళ్ళపల్లి మోహన్ రావు మాట్లాడుతూ జోన్ పరిధిలో అర్హులైన పేదల నుండి ఆరెంపుల బారుగూడెం కొండాపురం చింతపల్లి గ్రామాల నుండి జూలై నెలలో అధికారులు ఇళ్ల స్థలాలు కావాల్సిన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వ భూమిని కూడా గుర్తించి హద్దులు ఏర్పాటు చేశారని వెంటనే అధికారులు స్పందించి దరఖాస్తులు స్వీకరించిన గ్రామాలలో అధికారులు పంపించి లబ్ధిదారు గుర్తించి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయాలని లేని పక్షంలో ఇళ్ల స్థలాలు లేని లబ్ధిదారులచే ఇళ్లస్థలాలు ఆక్రమింప చేస్తామని హెచ్చరించారు. జోన్ పరిధిలో ఉన్న అధికమైన వారందరికీ దళిత బంధు బీసీ బందు గృహలక్ష్మి పథకం మైనార్టీ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో శాఖ కార్యదర్శిలు వల్లూరి సీతారాంరెడ్డి జి నాగయ్య ఎల్లయ్య వెంకటేశ్వరరావు మరియు జూన్ సభ్యులు రవికుమార్ తిరపయ్య వెంకటయ్య సాదక్ ఉప్పలయ్య రమేష్ శ్రీనివాసరావు నాగేశ్వరరావు పాషా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరిక



కూసుమంచి, అక్టోబర్ 29, (మనం న్యూస్): కూసుమంచి మండలం లాల్ సింగ్ తండాకు చెందిన పలువురు బీఆర్ ఎస్ నాయకులు భూక్య కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్లో చేరారు. వీరికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పొంగులేటి శీనన్న, కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్లో చేరిన వారిలో ఇద్దరు వార్డు సభ్యులు ధరావత్ హచ్చా, గుగులోతు వసంత శ్రీను, నాయకులు బాదావత్ గ్యామా, హత్తా, గుగులోతు సురేష్, శ్రీను, గుగులోతు భాస్కర్, మల్సూర్, ధరావత్ లాల్ సింగ్, నాగేశ్వరరావు ఉన్నారు

## వేల కోట్లతో అభివృద్ధి చేశా

- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, అక్టోబర్ 29, (మనం న్యూస్): ఖమ్మం నగరాన్ని వేలకోట్లతో అభివృద్ధి చేశానని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం పట్టణం లోని 16, 19డివిజన్ లలోని శ్రీరామ్ నగర్ రోడ్ నంబర్ -13లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం శ్రీనివాస్ అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడ మాట్లాడుతూ గోళ్ళపాడు సుందరీకరణ, ట్యాంక్ బండ్ లు, కొత్తూరు బ్రిడ్జి, సీసీ రోడ్స్, ఇంటింటికి మంచి నీరు, 4లైన్స్ రోడ్లు ,సెంట్రల్ లైటింగ్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఇలా ఎన్నో చేశామన్నారు. మున్నేరు సైడ్ వాల్, బ్రిడ్జి సీసీ రోడ్స్ ఇంకా చేయాల్సివి ఉన్నాయని తెలిపారు. మరొక్క అవకాశం ఇవ్వండి ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. మీకు అందుబాటులో ఉండే వ్యక్తిని, ఎక్కడ నుంచో వచ్చిన వారిని నమ్మవద్దని కోరారు. ఈ సమావేశంలో మేయర్ పి నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జెసి కృష్ణ, కార్పొరేటర్లు మేడారాపు వెంకటేశ్వర్లు, మక్బుల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ స్థాయి ముస్లిం ఐక్య సంఘం ఆవిష్కరణ



మధిర, అక్టోబర్ 29, (మనం న్యూస్): వ్యవసాయ మార్కెట్ యార్డు మధిర నందు జనాబ్ మౌలానా షేక్ ముజాహిద్ అధ్యక్షతన ముస్లిం ఐక్య సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో మధిర నియోజకవర్గస్థాయి ముస్లిం ఐక్య సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులుగా జనాబ్ మౌలానా షేక్ ముజాహిద్, ఉపాధ్యక్షులుగా జనాబ్ షేక్ హుస్సేన్, జనరల్ సెక్రటరీగా జనాబ్ షేక్ అబ్దుల్ మజీద్, ట్రెజరర్ గా జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, జాయింట్ సెక్రటరీగా జనాబ్ సయ్యద్ కరీంను ఎన్నుకున్నారు.అదేవిధంగా బోనకల్ మండల కమిటీ అధ్యక్షులుగా జనాబ్ షేక్ మహబూబ్ పాషా, కార్యదర్శిగా జనాబ్ షేక్ షాజహాన్ మరియు ఇతర సభ్యులను ఎన్నుకొనడం జరిగింది. ఎర్రుపాలెం మండలం కమిటీ అధ్యక్షులుగా జనాబ్ షేక్ బాసిత్ అలీ, కార్యదర్శిగా జనాబ్ షేక్ రఫీను మరియు ఇతర సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అదేవిదంగా మధిర మండల కమిటీ అధ్యక్షుడిగా జనాభా షేక్ గాలి, ఉపాధ్యక్షులుగా జనాబ్ ఎండి జమీర్, కార్యదర్శిగా జనాబ్ ఎస్ కే సైదులు మరియు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం యొక్క నామకరణమైన ముస్లిం ఐక్య సంఘం అనే పేరును మరియు సంఘం యొక్క లోగోను ఆవిష్కరించారు.

# భారత్ తడబాటు..



వన్డే ప్రపంచకప్లో వరుసగా ఐదు విజయాలతో జైత్రయాత్ర సాగిస్తున్న భారత క్రికెట్ జట్టుకు ఇంగ్లండ్ ఊహించని షాకిచ్చింది. లక్నోలోని ఏకనా స్టేడియం వేదికగా ఇండియా – ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న మ్యాచ్లో పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ కలిగిన భారత జట్టును ఇంగ్లీష్ బౌలర్లు 229 పరుగులకే కట్టడి చేశారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి క్రమం తప్ప కుండా వికెట్లు కోల్పోయిన టీమిండియా.. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (101 బంతుల్లో 87, 10 ఫోర్లు, 3 సిక్సర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా మిడిల్ ఓవర్లో కెఎల్ రాహుల్ (58 బంతుల్లో 39, 3ఫోర్లు), ఆఖర్లో సూర్యకుమార్ యాదవ్ (47 బంతుల్లో 49, 4 ఫోర్లు, 1 సిక్సర్) రాణించడంతో భారత్ ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

లక్నోలో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు వచ్చిన భారత్కు ఆది నుంచే కష్టాలు మొదలయ్యాయి. వోక్స్ వేసిన రెండో ఓవర్లో మూడో బంతికి ఫోర్ కొట్టి ఖాతా తెరిచిన శుభ్మన్ గిల్ (9) అతడే వేసిన నాలుగో ఓవర్లో ఆఖరి బంతికి ఎల్బీగా ఔటయ్యాడు. తొమ్మిది బంతులు ఆడిన కోహ్లి డకౌట్ అయ్యాడు. విల్లే వేసిన మూడో ఓవర్లో 4, 6, 6తో ఇన్నింగ్స్ ఆరంభించిన రోహిత్.. రెండు వికెట్లు పడటంతో నెమ్మదించాడు. నాలుగో స్థానంలో వచ్చిన శ్రేయాస్ అయ్యర్ (4) కూడా మరోసారి తన బలహీనతను చాటుతూ షార్ట్ లెంగ్త్ బాల్కే మార్క్ వుడ్కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు.

### రోహిత్ – రాహుల్ల కీలక ఇన్నింగ్స్..

40 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన దశలో క్రీజులోకి వచ్చిన రాహుల్తో జతకలిసిన రోహిత్.. నిదానంగా ఆడాడు. 14.2 ఓవర్లలో భారత్ 50 పరుగుల మార్కును దాటింది. ఇంగ్లండ్ బౌలర్లు ఒత్తిడి తెచ్చినా అనవసరపు షాట్లకు పోకుండా నిదానమే ప్రధానం అన్నట్టుగా సాగింది ఈ ఇద్దరి బ్యాటింగ్. అదిల్ రషీద్ వేసిన 20వ ఓవర్లో మూడో బంతిని స్వీప్ చేసి బౌండరీకి తరలించిన రోహిత్.. 57 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తిచేశాడు. ఇదే క్రమంలో రోహిత్ అంతర్జాతీయ క్రికెట్లో 18 వేల పరుగుల మైలురాయిని దాటాడు. వన్డే వరల్ కప్లో రోహిత్కు ఇది మూడో అర్థ సెంచరీ (వన్డేలలో 54వది) మొత్తంగా 12వది. లివింగ్స్టన్ వేసిన 25వ ఓవర్లో రాహుల్ రెండు బౌండరీలు బాదడంతో భారత్ స్కోరు మూడంకెలకు చేరింది. రోహిత్ – రాహుల్లు నాలుగో వికెట్కు 91 పరుగులు జోడించి ఇక కుదురుకుంటున్నారనుకుంటున్న తరుణంలో బౌలింగ్కు వచ్చిన డేవిడ్ విల్లే భారత్ను మరోసారి దెబ్బకొట్టాడు. అతడు వేసిన 31వ ఓవర్లో రెండో బంతికి భారీ షాట్ ఆడబోయిన రాహుల్.. మిడాన్ వద్ద జానీ బెయిర్ స్టోకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. రాహుల్ ఔటైనా సూర్యకుమార్ యాదవ్ జతగా భారత్ను నడిపించిన రోహిత్.. సెంచరీకి దగ్గరవుతున్న క్రమంలో అదిల్ రషీద్ వేసిన 37వ ఓవర్లో ఐదో బంతికి లివింగ్స్టన్కు క్యాచ్ ఇచ్చాడు. రోహిత్ – సూర్యలు ఐదో వికెట్కు 33 పరుగులు జోడించారు.

రోహిత్ నిష్క్రమించినా సూర్యకుమార్ క్రీజులో ఉండటంతో భారత్ మెరుగైన స్కోరు అయినా సాధిస్తుందని అభిమానులు భావించారు. కానీ రోహిత్ స్థానంలో క్రీజులోకి వచ్చిన రవీంద్ర జడేజా (8) కూడా విఫలమయ్యాడు. రషీద్.. జడేజాను ఎల్బీగా వెనక్కిపంపాడు. మహ్మద్ షమీ (1)ని మార్క్ వుడ్ ఔట్ చేశాడు. చివరిదాకా ఉంటాడనుకున్న సూర్య కూడా అర్థ సెంచరీకి ఒక్క పరుగు దూరంలో విల్లే వేసిన 47వ ఓవర్లో రెండో బంతికి క్రిస్ వోక్స్కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆఖర్లో జస్ప్రిత్ బుమ్రా (16), కుల్దీప్ యాదవ్ (9 నాటౌట్) లు భారత స్కోరును 225 పరుగుల మార్కును దాటించారు. ఇంగ్లండ్ బౌలర్లలో డేవిడ్ విల్లే మూడు వికెట్లు తీశాడు. క్రిస్ వోక్స్, అదిల్ రషీద్లు తలా రెండు వికెట్లు పడగొట్టారు. మరి ఈ మెగా టోర్నీలో భారత జైత్రయాత్ర కొనసాగాలంటే బౌలింగ్కు అనుకూలిస్తున్న లక్నో ప్పి ఇండియా బౌలర్లు ఇంగ్లండ్ బ్యాటర్లకు ఏ మేరకు అడ్డుకుంటారో చూడాలి.

# ఇంగ్లండ్కు ఐసీసీ షాక్..! ఆఫ్ఘన్కు గుడ్ న్యూస్..

### పాక్లో జరిగే ఛాంపియన్ ట్రోఫీపై కీలక అప్డేట్..!

ఇంగ్లండ్ క్రికెట్ టీమ్కు అంతర్జాతీయ క్రికెట్ నియం త్రణ మండలి షాక్ ఇచ్చింది. 2025లో పాక్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ట్రోఫీకి సంబంధించిన అర్హత ప్రమాణాలపై ఐసీసీ కీలక సమాచారం అందిం చింది. వరల్ కప్–2023 లీగ్ దశ తర్వాత టాప్లో నిలిచే ఏడు జట్లను మాత్రమే ఈ ట్రోఫీకి నేరుగా అర్హత సాధిస్తాయని ప్రకటించింది. టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు బరిలోకి దిగుతాయని పేర్కొంది. భారత్ వేదికగా జరుగు తున్న ప్రపంచకప్లో పది జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో లీగ్లో దశలో తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లే సెమీ ఫైనల్కు వెళ్తాయి. అయితే, వరల్ కప్ లీగ్ దశ ముగిసే సమయానికి పాయింట్ల పట్టికలో తొలి ఏడు స్థానాల్లో నిలిచిన జట్లు చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించ నుండ గా.. ఆతిథ్య పాక్ జట్టుతో కలిసి ఎనిమిది జట్లు ట్రోఫీలో ఆడనున్నాయి. 2025 చాంపియన్స్ ట్రోఫీ క్వాలిఫికేషన్ సిస్టమ్ను 2021లో ఐసీసీ బోర్డు ఆమోదించిందని ఐసీసీ ప్రతినిధి క్రికెట్ ఇన్ఫోకి తెలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీని చివరిసారిగా 2017లో నిర్వహించగా.. భారత్ను ఓడించి పాక్ టైటిల్ను సొంతం చేసుకున్నది.

### ఇంగ్లండ్ కష్టమే..

ఐసీసీ నిబంధనల ప్రకారం వరల్ కప్లో టాప్–7లో నిలిచిన జట్లకు మాత్రమే ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడే అవకాశం వస్తే ఇంగ్లండ్ వంటి బలమైన జట్లు సైతం టోర్నీకి దూరమయ్యే ఛాన్స్ ఉన్నది. భారత్ వేదికగా జరుగుతున్న ప్రపంచప్ కప్లో పాయింట్ల పట్టికలో ఇంగ్లండ్ చెత్త ప్రదర్శనతో పదో స్థానానికి పరిమితమైంది. లక్కీగా ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఛాంపియన్స్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించే అవకాశం ఉన్నది. ఆఫ్ఘన్ జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉన్నది. వరల్ కప్లో గ్రూప్ రౌండ్ మ్యాచ్లు ముగిసిన తర్వాత ఏయే జట్లు తొలి ఏడు స్థానాల్లో నిలుస్తాయో చూడాల్సిందే. అయితే, ఐసీసీ తీసుకున్న నిర్ణయంపై వెస్టిండ్, జింబాబ్వే, ఐర్లాండ్ తది తర సభ్యదేశాలు పెదవి విరుస్తున్నాయి. ఇప్పటికే ఐసీసీ సభ్యత్వం ఈ దేశాలు ఇప్పటికే ప్రపంచకప్కి అర్హత సాధిం చలేకపోయాయి. ఆయా దేశాలకు ఆడే అవకాశం లేకపో వడంతో ట్రోఫీని కోల్పోతామంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి.

# ఇంగ్లండ్ ఇంటికి.. భారత్ సెమీస్ బెర్త్ ఖాయం



వన్డే ప్రపంచకప్లో భారత జైత్రయాత్ర కొనసాగుతోంది. బ్యాటింగ్లో తడబడ్డా భారత బౌలర్ల విజృంభణతో ఈ మెగా టోర్నీలో భారత్ ఆరో విజయాన్ని నమోదుచేసింది. లక్నో వేదికగా జరిగిన మ్యాచ్లో బ్యాటింగ్లో కాస్త తడబడ్డా మన బౌలర్ల సమిష్టి కృషితో భారత్.. ప్రపంచకప్లో సెమీస్ బెర్తు ఖాయం చేసుకుంది. రోహిత్ సేన నిర్దేశించిన 230 పరుగుల ఛేదనలో ఇంగ్లండ్.. 34.5 ఓవర్లలో 129 కే ఆలౌట్ అయింది. ఫలితంగా భారత్.. వంద పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. ఈ విజయంతో తిరిగి అగ్రస్థానానికి చేరుకోగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ అధికారికంగా సెమీస్ రేసు నుంచి తప్పుకుంది.

### నిప్పులు చెరిగిన బుమ్రా, షమీ..

లక్నో పిచ్ బౌలర్లకు అనుకూలిస్తుందని భారత్ బ్యాటింగ్తో క్లారిటీ వచ్చినా స్వల్ప ఛేదనే కావున ఇంగ్లండ్ ఆ దిశ గా సాగుతుందేమోననిపించింది. కానీ భారత పేస్ ద్వయం జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ షమీలు ఇంగ్లండ్కు ఆ ఆలోచనను ఆదిలోనే తుంచేశారు. ఇన్నింగ్స్ ధాటిగా ఆరంభించేందుకు యత్నించిన ఇంగ్లండ్ ఓపెనర్ డేవిడ్ మలన్ (17 బంతుల్లో 16, 2 ఫోర్లు, 1 సిక్స్)ను ఔట్ చేసి బుమ్రా ఇంగ్లండ్ వికెట్ల పతనాన్ని మొదలుపెట్టాడు. బుమ్రా వేసిన ఐదో ఓవర్ ఐదో బంతికి మలన్ క్లీన్ బౌల్ అయ్యాడు. మరుసటి బంతికే జో రూట్ ఎల్బీగా నిష్క్రమించాడు. సిరాజ్ పెద్దగా ప్రభావం చూపకపోవడంతో రోహిత్.. ఆరో ఓవర్లోనే షమీకి బంతి నిచ్చాడు. షమీ వేసిన ఆరో ఓవర్లో బంతులను అడ్డుకునేందుకు తంటాలు పడ్డ స్టోక్స్ (0).. అతడే వేసిన 8వ ఓవర్లో ఆరో బంతికి క్లీన్ బౌల్ అయ్యాడు. పదో ఓవర్లో బుమ్రా.. బెయిర్ స్టో (23 బంతుల్లో 14, 2 ఫోర్లు) ను ఔట్ చేసి ఇంగ్లీష్ జట్టును ఒత్తిడిలోకి నెట్టాడు.

### మిడిలార్డర్దదీ అదే కథ..

భారత పేసర్ల విజృంభణతో ఆత్మరక్షణలోకి వెళ్లిన ఇంగ్లండ్.. డిఫెన్స్ను ఆశ్రయించింది. జోస్ బట్లర్ (23 బంతుల్లో 10, 1 ఫోర్) మోయిన్ అలీ (31 బంతుల్లో 15) వికెట్లు కాపాడుకునేందుకు తంటాలుపడ్డారు. దీంతో రోహిత్.. కుల్దీప్ యాదవ్ను రంగంలోకి దించాడు. కుల్దీప్ వేసిన 16వ ఓవర్లో తొలి బంతికే బట్లర్ క్లీన్ బౌల్ అయి వెనుదిరిగాడు. 8 ఓవర్ల పాటు వికెట్ పడకుండా కాపాడిన మోయిన్ అలీనీ షమీ ఔట్ చేశాడు. సెకండ్ స్పెల్ లో బౌలింగ్కు వచ్చిన షమీ.. 24వ ఓవర్లో తొలి బంతికి అలీని పెవిలియన్కు పంపాడు. అతడి స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన క్రిస్ వోక్స్ (10)ను జడేజా బోల్తా కొట్టించాడు. గెలుపు మీద ఆశలు లేకున్నా ఇంగ్లండ్ను కాపాడతాడేమోనని భావించిన లియామ్ లివింగ్స్టన్ (46 బంతుల్లో 27, 2 ఫోర్లు) ను కుల్దీప్ ఎల్బీగా వెనక్కిపంపాడు.

### తోకను కత్తిరించిందీ వాళ్లే..

టాపార్డర్తో పాటు మిడిలార్డర్ పనిపట్టిన షమీ, బుమ్రాలు .. తోకను కూడా కత్తిరించారు. రెండు ఫోర్లు కొట్టిన అదిల్ రషీద్ (13)ను 34వ ఓవర్లో ఆఖరి బంతికి క్లీన్ బౌల్ చేశాడు. డేవిడ్ విల్లే మెరుపులు మెరిపించినా అవి ఓటమి అంతరాన్ని తగ్గించాయే తప్ప ఇంగ్లండ్ను గెలిపించలేదు. ఆఖరికి మార్క్ వుడ్ (0)ను బుమ్రా బౌల్ చేయడంతో ఇంగ్లండ్ కథ ముగిసింది. భారత బౌలర్లలో షమీ నాలుగు వికెట్లు తీయగా బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్కు రెండు వికెట్లు దక్కాయి.

# వరల్డ్ కప్లో ఫ్యాన్స్కు దిమ్మతిరిగే సీన్స్



వరల్డ్ కప్ 2023లో తొలిసారి విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ను దారుణంగా నిరాశ పరిచాడు. ఇప్పటివరకు టోర్నీలో అద్భుతంగా ఆడుతున్న కోహ్లీ.. ఇంగ్లండ్తో జరుగుతున్న అత్యంత కీలక పోరు లో 9 బంతులాడి ఖాతా తెరవకుండానే డకౌట్గా వెనుతిరిగాడు. అక్టోబర్ 28, 29.. ఈ రెండు తేదీలు క్రికెట్ ఫ్యాన్స్కు భారీ షాకిచ్చాయి. ఎందుకంటే వరల్ కప్ లో 29వ తేదీన ఇంగ్లండ్తో జరుగుతున్న మ్యాచ్లో టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ డకౌటయ్యాడు. డేవిడ్ విల్లీ వేసిన ఇన్నింగ్స్ 7వ ఓవర్లో మిడాన్ వైపు షాట్ ఆడబోయిన కోహ్లీ.. అక్కడ స్టోక్స్కు సింపు ల్ క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఈ టోర్నీలో విరాట్ డకౌట్ కావడం ఇదే తొలిసారి. గిల్ అవుట్నే జీర్ణించుకోలేకపోయిన ఫ్యాన్స్.. ఇలా కోహ్లీ ఏకంగా డకౌట్ అవడంతో షాకైపోయారు. దీనికి సరిగ్గా ఒక్కరోజు ముందు అంటే 28వ తేదీన కూడా ఫ్యాన్స్కు ఇలాంటి షాకే తగిలింది. స్టార్ ఆటగాడు.. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ కూడా ఫ్యాన్స్కు ఇచ్చాడీ షాక్. న్యూజిల్యాండ్తో జరిగిన మ్యాచ్లో 9 ఓవర్లు వేసిన స్టార్క్.. 9.88 ఎకానమీతో 89 రన్స్ ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఇప్పటివరకు స్టార్క్ ఇలా వరల్ కప్ మ్యాచ్లో ఒక్క వికెట్ కూడా తీయకపోవడం ఇదే తొలిసారి.

టోర్నీలో అద్భుతంగా ఆడుతూ.. ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెడుతున్న ఇద్దరు స్టార్ ఆటగాళ్లు ఇలా వరుస రోజుల్లో ఇలా ఫెయిల్యూర్స్ నమోదు చేయడం ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోతున్నారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా పోస్టు పెడుతూ.. తమ బాధను వెళ్లగక్కు తున్నారు.

కోహ్లీ ఇప్పటివరకు ఆడిన 5 మ్యాచుల్లో ఆస్ట్రేలియాపై 85, ఆఫ్ఘని స్తాన్పై 55, పాకిస్తాన్పై 16, బంగ్లాదేశ్పై 103, న్యూజిల్యాండ్పై 95 పరుగులు చేసి ఫుల్ ఫాంలో కనిపించాడు. అలాగే స్టార్క్ కూడా తొలి మ్యాచ్లో ఇండియాపై 1 వికెట్, సౌతాఫ్రికాపై 2 వికెట్లు, శ్రీలంకపై 2 వికెట్లు, పాకిస్తాన్పై 1 వికెట్, నెదర్లాండ్స్పై1 వికెట్ తీసుకున్నాడు. అయితే న్యూజిల్యాండ్తో జరిగిన మ్యాచ్లో మాత్రం ఒక్క వికెట్ తీయలేక పోయాడు.

# రోలెక్స్.. నా ప్రయాణాన్ని పూర్తిగా మార్చేసింది



చెన్నై: కార్తి హీరోగా నటించిన కొత్త చిత్రం 'జపాన్'. రాజు మురుగన్ దర్శకుడు. దీపావళి కానుకగా విడుదల కానున్న ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ శనివారం చెన్నైలో జరిగింది. ఇందులో సూర్య పాల్గొన్నారు.''నా తమ్ముడు కార్తి నటించిన 25వ చిత్రమిది. నాకు 'సింగం' ఎంతటి విజయాన్ని అందించిందో.. కార్తికి 'జపాన్' అంతటి ఘన విజయాన్ని అందించాలని కోరుకుంటున్నా. నా తదుపరి చిత్రం 'కంగువా' కోసం అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. సినిమా అద్భుతంగా సిద్ధమవుతోంది. అభిమానులు తప్పకుండా సెలబ్రేట్ చేసుకుంటారు. లోకేశ్ కనగరాజ్ ఇచ్చిన 'రోలెక్స్' పాత్ర పూర్తిగా నా కెరీర్నే మార్చేసింది. 'ఢిల్లీ(ఖైదీ 2)' ఎప్పుడైతే రిటర్న్ అవుతాడో.. అదే సమయంలో రోలెక్స్ కూడా తిరిగి వస్తాడని నేనూ వింటున్నా'' అని సూర్య అన్నారు. అనంతరం కార్తి మాట్లాడుతూ.. ''మణిరత్నం వద్ద అసిస్టెంట్గా నా కెరీర్ మొదలుపెట్టా. అభిమానులు చూపించిన ప్రేమ, ఆదరణ వల్లే నేను ఇక్కడి వరకూ రాగలిగా. నాతో కలిసి ఓ సినిమా చేయాలని ఇప్పటివరకూ ఏ దర్శకుడిని అడగలేదు. కానీ, రాజు మురుగన్ని మాత్రం అడిగా. రిపోర్టర్ నుంచి ఆయన దర్శకుడిగా మారారు. 'జపాన్' నాకెంతో నచ్చి చేసిన చిత్రం. అద్భుతమైన కంటెంట్ను వినోద భరితంగా చూపించారు. సూర్య అన్న నాకు స్ఫూర్తి'' అని తెలిపారు. తమిళనాడులోని అనేక బంగారు దుకాణాల నుంచి కొన్ని కిలోల బంగారాన్ని దొంగలించిన ఓ వ్యక్తి కథ ఆధారంగా 'జపాన్' కథను తీర్చిదిద్దారు. ఇందులో కార్తి బంగారం స్మగ్లింగ్ చేసే వ్యక్తి పాత్రలో కనిపించనున్నారు. కామెడీ జోడించి, కొత్త అవతారంలో ఆయన అలరించనున్నారు. అను ఇమ్మాన్యుయేల్ కథా నాయిక. జీవీ ప్రకాశ్ కుమార్ స్వరాలందిస్తున్నారు.

# సిద్ధార్థ్, అదితి ఫొటోపై దర్శకుడి కామెంట్



ఎవరైనా హీరో, హీరోయిన్ కాస్త చనువుగా కనిపిస్తే చాలు వారి మధ్య ఏదో ఉందనే గుసగుసలు వినిపిస్తాయి. సంబంధిత పోస్టు నెట్టింట చక్కర్లు కొడతాయి. సిద్ధార్థ్ , అదితి రావు హైదరి విషయంలో కొంత కాలంగా ఇదే జరుగుతోంది. వీరికి ఆహ్వానం అందిన ఏ కార్యక్రమానికైనా కలిసి వెళ్లడం, కుటుంబంలో జరిగే ఫంక్షన్లో కలిసి కనిపించడంతో ఈ రూమర్స్కు మరింత బలం చేకూరినట్లైంది. సిద్ధార్థ్ తాజాగా పంచుకున్న ఓ ఫొటో మరోసారి చర్చకు దారి తీసింది. దాన్ని దర్శకుడు అజయ్ భూపతి తన ఖాతాలో పోస్ట్ చేస్తూ తనదైన శైలిలో కామెంట్ చేయడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇంతకీ

### అజయ్ ఏమన్నారంటే?



అక్టోబరు 28న అదితి పుట్టినరోజు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ ఇన్స్టాగ్రామ్ వేదికగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. 'హ్యాపీబర్త్ డే పార్టనర్' అంటూ గతంలో అదితితో కలిసి దిగిన ఫొటోని షేర్ చేశారు. అదే పిక్చర్ను అజయ్ భూపతి 'ఎక్స్' (ట్విటర్)లో పోస్ట్ చేస్తూ.. ''దీనికి కారణం నేనని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. అసలేం జరుగుతోంది?'' అని సరదాగా కామెంట్ పెట్టారు. ఇంతకీ ఈ దర్శకుడు ఎందుకు రియాక్ట్ అయ్యారని అనుకుంటున్నారా? అజయ్ భూపతి తెరకెక్కించిన 'మహాసముద్రం'లో సిద్ధార్థ్, అదితి కలిసి నటించారు. ఈ సినిమాతోనే వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి, అది ప్రేమ వరకూ వెళ్లిందని చాలామంది అనుకుంటున్నారు. అయితే, ఇప్పటివరకూ ఈ విషయమై ఇరువురు స్పందించలేదు. ఇద్దరూ కలిసున్న ఫొటోలను అప్పుడప్పుడూ షేర్ చేస్తూ ఉంటారు. అదే సినిమాలో శర్వానంద్, అనూ ఇమ్మాన్యుయేల్ మరో జోడీగా కనిపించిన సంగతి తెలిసిందే.

మనం సినిమా
manamcinema



# నిత్యామీనన్కు కాబోయే వరుడు అలా ఉండాలట..!

పుష్కర కాలం క్రితం వచ్చిన 'అలా మొదలైంది' సినిమాతో తెలుగు చిత్ర సీమలోకి అడుగుపెట్టింది ఈ మలయాళ బ్యూటీ. తొలి సినిమాతోనే తిరుగులేని పాపులారిటీ తెచ్చుకుంది. ఆ తర్వాత 'ఇష్క్', 'గుండెజారి గల్లంతయ్యిందే', 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' ఇలా బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా పేరు సంపాదించుకుంది. ఆ మధ్య కాస్త డల్ అయినట్లు కనిపించినా.. 'భీమ్లానాయక్', 'తిరు' సినిమాలతో మళ్లీ తిరిగి హిట్ ట్రాక్లోకి వచ్చేసింది. ఇటీవలే వచ్చిన కుమారి శ్రీమతితో ఓటీటీలోనూ అదరగొట్టింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ తన పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. పెళ్లి విషయంలో తనకు స్థిరమైన అభిప్రాయాలు ఉన్నాయని, పెళ్లి అనేది సోషల్ అండ్ ఫైనాన్షియల్ సెక్యూరిటీతో ముడిపడి ఉన్న సెటప్ అని చెప్పింది. తనకు అలాంటి సెక్యూరిటీ అవసరం లేదని, ఎవరైనా దానికి మించి ఆలోచించేవాడు దొరికితే తప్పకుండా వివాహం చేసుకుంటానని స్పష్టం చేసింది. ఇక ఇటీవలే ఈ బ్యూటీ నటించిన కుమారి శ్రీమతి వెబ్ సిరీస్ రిలీజై మంచి ఆదరణ దక్కించుకుంది. ప్రైమ్లో రిలీజైన ఈ వెబ్ సిరీస్ ఫ్యామిలీ ఆడియెన్స్కు విపరీతంగా ఆకట్టుకుంది. ఇక వెబ్ సిరీస్కు వచ్చిన రెస్పాన్స్ చూసి నిత్యా మాస్టర్ పీస్ అనే మరో వెబ్ సిరీస్ చేసింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.